
RNI: TEL TEL /2019/12836

అభ్యుదయం

The Pride of Telugu national daily



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో
నియోజక వర్గాల వారిగా
విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ శనివారం 31-10- 2026 సంపుటి : 6 సంచిక : 256 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00



ఏపీకి వర్ష సూచన

-నేడు వాయుగుండంగా అల్పపీడనం!
-దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో మూడు రోజుల పాటు మోస్తరు వర్షాలు
-మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లొద్దు
-విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక

550 ఎకరాల వివాదాస్పద భూములపై సుప్రీంకోర్టు తీర్పు

- సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే అమ్మకానికి సిద్ధం
- 550 ఎకరాల భూముల విక్రయంపై ప్రభుత్వం కీలక నిర్ణయం
- లక్షన్నర కోట్ల విలువైన భూములు విక్రయిస్తాం
- భూములను నగదుగా మార్చుకుంటేనే ప్రభుత్వ అవసరాలు తీరుతాయన్న రేవంత్
- భూముల అమ్మకంపై రిసోర్సెస్ మొబిలైజేషన్ సబ్ కమిటీకి బాధ్యతలు
- రాష్ట్రవ్యాప్తంగా విడతలవారీగా భూముల విక్రయానికి ప్రణాళిక
- వీలైనంత త్వరగా భూముల అమ్మక ప్రక్రియ పూర్తి చేస్తాం
- కోర్టు వివాదాల్లో ఉన్న భూములపై సీఎం కీలక వ్యాఖ్యలు
- కేసీఆర్ కంటే నేనే శ్రీమంతుడినంటూ రేవంత్ వ్యాఖ్యలు

మిగతా 2లో





హైదరాబాద్, **అభ్యుదయం** తెలంగాణలోని మియాపూర్‌లో ఉన్న 550 ఎకరాల విలువైన వివాదాస్పద భూములపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి 24 గంటలు కూడా గడువకముందే సీఎం రేవంత్‌రెడ్డి ఆ భూములను అమ్మేస్తామని ప్రకటించారు. వాటిని సంరక్షించి, భవిష్యత్తు తరాలకు ఉపయోగ పడేలా చేస్తామని చెప్పాల్సింది పోయి అమ్మేస్తామని వెంటనే ప్రకటించేశారు.ఒక అడుగు ముందుకు వేసి ఈ భూముల అమ్మ కాల ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'రిసోర్సెస్ మొబిలైజేషన్ సబ్ కమిటీ' చూస్తుందని కూడా చెప్పారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో లక్షన్నర కోట్ల విలువైన భూములు కాపాడామని, నిధులు సమకూర్చుకునేందుకు వాటని విడతలవారీగా అమ్ముతామని చెప్పారు. వీలైనంత త్వరగా భూముల అమ్మకం ప్రక్రియను పూర్తిచేస్తామని, భూమిగా ఉంటే ఉపయోగం ఉండదని, త్వరగా నగదుగా మార్చేస్తే ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించుకోవచ్చంటూ సెలవిచ్చారు.



హైదరాబాద్‌లో భారీ వర్షం,

జలమయమైన రోడ్లు.. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

- నెలరోజుల ఉక్కపోతకు తెర.. ఒక్కసారిగా కురిసిన భారీ వర్షం
- ఉరుములు, మెరుపులతో నగరాన్ని ముంచెత్తిన వాన
- గంటపాటు కురిసిన వర్షంతో జలమయమైన ప్రధాన రహదారులు
- బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ సహా పలు ప్రాంతాల్లో వర్షం
- మాదాపూర్, హైటెక్‌సిటీ, కేపీహెచ్‌బీలో భారీగా ట్రాఫిక్ జామ్
- అమీర్‌పేట్, కూకట్‌పల్లి, ఉప్పల్ ప్రాంతాల్లోనూ వర్ష ప్రభావం
- రోడ్లపై నిలిచిన వర్షపు నీరు.. స్తంభించిన జనజీవనం
- భారీ వర్షంతో వాహనదారులకు తప్పని ట్రాఫిక్ ఇబ్బందులు

మత్స్యకారుల సమస్యలకు
శాశ్వత పరిష్కారాలు అన్వేషించాలి

- వేట పడవలకు బీమా సౌకర్యం కల్పించే అంశంపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- దీపావళి తర్వాత మత్స్యకార గ్రామాల్లో క్షేత్ర స్థాయి పర్యటన
- మత్స్యకారుల సమస్యలపై స్వయంగా అధ్యయనం చేస్తా
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

అమరావతి, **అభ్యుదయం**తీర ప్రాంత మత్స్యకారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ కాకినాడ జిల్లా అధికారులను ఆదేశించారు. తుపానులు వచ్చిన ప్రతిసారీ తాత్కాలిక చర్యలు చేపట్టడం కాకుండా, తీర ప్రాంత ప్రజలకు శాశ్వత రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.





ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు

- సున్నిత పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు
- బ్యాలెట్ పేపర్ల భద్రతలో ఎలాంటి లోపాలకు తావుండకూడదు
- ఫిర్యాదులపై తక్షణ స్పందన, నిష్పక్షపాత విచారణ తప్పనిసరి
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా

ఎల్ నినో వెళ్లిపోయాక..
వర్షాలే వర్షాలు?



- ఎల్‌నినో ప్రభావం తగ్గిన తర్వాత లా నినా ప్రవేశించే అవకాశం
- వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు కొనసాగనున్న ఎల్‌నినో ప్రభావం
- లా నినా ఏర్పడితే భారత్‌లో బలపడనున్న నైరుతి రుతుపవనాలు
- సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశాలు
- కరువు పరిస్థితుల నుంచి ఉపశమనం కలిగించే సూచనలు
- ఎల్‌నినో, లా నినా మార్పులపై శాస్త్రవేత్తల నిశిత పరిశీలన
- ప్రతి మూడు నుంచి ఏడేళ్లకు ఒకసారి మారనున్న ఎన్‌సో వాతావరణ చక్రం
- పసిఫిక్ మహాసముద్ర ఉష్ణోగ్రతలే కీలకం.. వాతావరణ మార్పులపై ఉత్కంఠ

పిక్చర్ 2లో

550 ఎకరాల భూమిని కాపాడింది కేసీఆర్





- 2015లోనే సీనియర్ న్యాయవాది సీఎస్
- వైద్యనాథన్‌ను నియమించినం: హరీశ్
- మియాపూర్ భూములు అమ్ముతామని సీఎం రేవంత్ ప్రకటించడం సిగ్గుచేటు
- ఆధారాలు సహా 'ఎక్స్'లో పోస్టు చేసిన బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు
- ప్రైవేట్ పార్టీల తరుపున వాదించింది కాంగ్రెస్ నేత కాదా?
- బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ ప్రశ్న
- భూములు కాపాడింది మేమే.. అమ్మేందుకు సిద్ధమైంది మీరే!
- కేసీఆర్ హయాంలో భూములకు రక్షణ.. రేవంత్ హయాంలో అమ్మకానికి రంగం!
- సుప్రీంకోర్టు రికార్డులే సాక్ష్యం.. హరీశ్‌రావు ఎదురుదాడి!
- ఎనిమిదేండ్ల న్యాయపోరాటాన్ని మరిచారా?
- రేవంత్ వ్యాఖ్యలకు ఆధారాలతో కౌంటర్!

హైదరాబాద్, **అభ్యుదయం** : మియాపూర్‌లోని 550 ఎకరాల భూమిని కాపాడింది కేసీఆర్ హయాంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమేనని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు తేల్చిచెప్పారు. ఈ మేరకు శుక్రవారం 'ఎక్స్' వేదికగా ఆధారాలు చూపుతూ కేసీఆర్‌పై సీఎం రేవంత్ చేసిన ఆరోపణలను తిప్పికొట్టారు. నాటి ప్రభుత్వం భూములను కాపాడితే నేటి కాంగ్రెస్ సర్కార్ వాటిని అమ్ముకొనేందుకు సిద్ధమైందని మండిపడ్డారు.

మిగతా 2లో




నిమ్స్ ఆస్పత్రిలో రెండో రోజు కొనసాగుతున్న అధికారుల తనిఖీలు

2లో

- కింది స్థాయి ఉద్యోగుల నియామకాల్లో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు
- 540 మంది ఉద్యోగుల నియామక ప్రక్రియపై ఏసీబీ ఆరా
- ఒక్కొక్కరి నుంచి రూ.60 వేల నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేసినట్లు ఆరోపణలు
- క్యాంటీన్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు.. సర్జికల్ స్టోర్‌లో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సోదాలు
- నిమ్స్ అక్రమాల్లో కీలక వ్యక్తుల పాత్రపై ఏసీబీ దృష్టి
- తొలిరోజు సుమారు 15 గంటల పాటు కొనసాగిన మూడు శాఖల తనిఖీలు

550 ఎకరాల భూమిని కాపాడింది కేసీఆర్



'బీఆర్ఎస్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పోరాడి కాపాడిన విలువైన ప్రభుత్వ భూమిని.. ఈ రోజు అమ్ముకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగంగా ప్రకటించడం సిగ్గుచేటు' అని నిప్పులు చెరిగారు. మియాపూర్ 550 ఎకరాల వివాదంపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన తర్వాత, ముఖ్యమంత్రి మీడియా సమావేశం పెట్టి చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలని సుప్రీంకోర్టు రికార్డులే స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. మియాపూర్ భూ వివాదం 2003లోనే ఎస్ఎల్పీగా సుప్రీంకోర్టుకు చేరిందని గుర్తు చేశారు.

2013లో అది సివిల్ అప్పీల్‌గా మారినట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న ఈ విలువైన భూమి ప్రభుత్వం చేజారిపోకూడదని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ దృఢ నిశ్చయంతో వ్యవహరించారని గుర్తుచేశారు. 2015లోనే దేశంలోనే అత్యుత్తమ న్యాయవాదుల్లో ఒకరైన సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్‌ను ప్రత్యేకంగా నియమించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ వివరాలన్నీ సుప్రీంకోర్టు రికార్డుల్లో స్పష్టంగా నమోదయ్యాయని, ప్రజలందరికీ అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్ 2015 ఏప్రిల్ 7 నుంచి తెలంగాణ ప్రభుత్వం తరఫున మియాపూర్ భూముల రక్షణ కోసం సుప్రీంకోర్టులో వాదిస్తూ వచ్చారని వివరించారు. 2015 నుంచి 2023 వరకు దాదాపు 8 ఏండ్ల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ భూముల పరిరక్షణ కోసం అలుపెరుగని న్యాయపోరాటం చేసినట్టు వివరించారు. మియాపూర్ భూమికి సంబంధించిన ప్రతి పిటిషన్, ప్రతి అఫిడవిట్, సమగ్ర ఆధారాలను సుప్రీంకోర్టు ముందు ఉంచింది నాటి బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టంచేశారు.

2023నాటి విజయమే కీలకం

'ఆంధ్రప్రదేశ్ జాగీర్ల రద్దు నిబంధనలు, అతియత్ విచారణ చట్టం కింద ఉన్న సంబంధిత టెర్మినాలజీ, రూల్స్ చర్చించడం సముచితం. ట్రినిటీ ఇన్‌ఫ్రా వెంచర్స్ లిమిటెడ్ వర్సెస్ ఎంఎస్ మూర్తి 2023 ఎస్సీసీ ఆన్‌లైన్ ఎస్సీ 738 కేసులో ఈ కోర్టు ఇచ్చిన తీర్పులోని 93వ పేరా నుంచి కొన్ని సంబంధిత పదజాలాలు ఉదహరించింది' అని సుప్రీంకోర్టు మియాపూర్ భూముల తీర్పులో పేర్కొన్నట్టు హరీశ్ రావు తెలిపారు.

మియాపూర్ భూముల అమ్మకానికి సీఎం ప్రకటన

శుక్రవారం ఢిల్లీలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రధానంగా రాష్ట్రంలో కోర్టుల్లో ఉన్న భూములు, తీర్పులు వచ్చిన భూముల గురించే మాట్లాడారు.

రూ.లక్షన్నర కోట్ల భూములు

మియాపూర్‌లో 550 ఎకరాల భూమి సహా రాష్ట్రంలోని ఏడు ప్రాంతాల్లో న్యాయస్థానాల్లో ఉన్న ప్రభుత్వ భూముల చిక్కుముడులు విడిపోయాయని, వాటిని అమ్మేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ భూముల విలువ కనీసం రూ.50 వేల కోట్ల దాకా ఉంటుందని తెలిపారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో ఉన్న రిసోర్స్ మొబిలైజేషన్ సబ్ కమిటీ ఈ భూమి అమ్మకం గురించి తగిన చర్యలు తీసుకుంటుందని వివరించారు. మూడేండ్లలో తాము రూ.లక్షన్నర కోట్ల విలువైన భూములను కాపాడామని, వాటిని క్రమంగా అమ్ముతామని చెప్పారు. గచ్చిబౌలి, మామిడిపల్లిల్లో ఉన్న ఐఎంజీ భారత్‌కు చెందిన రూ.40 వేల కోట్ల విలువైన 800 ఎకరాల భూములు, కొండాపూర్‌లోని 36 ఎకరాలు, మంచిరేవులలో 143 ఎకరాలను రక్షించామని, మంచిరేవులలో ఒక స్కూలుకు భూమి కేటాయించామని తెలిపారు. భూపాలపల్లి జిల్లాలో 400 ఎకరాల భూమి ఉన్నదని, ఇలా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో లక్షన్నర కోట్ల విలువైన భూములను కాపాడామని చెప్పారు. నిధులు సమకూర్చుకునేందుకు భూములు అమ్ముతామని, హెచ్‌ఎండీఏ పరిధిలో ఉండే భూములను లే అవుట్లు వేసి విక్రయిస్తామని, భూములమ్మి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రభుత్వానికి బీఆర్ఎస్ పార్టీ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మియాపూర్ భూములు పేదలకు పంచాలి

ఆ భూములపై రేవంత్‌వి పచ్చి అబద్ధాలు
1995 నుంచి నలుగుతున్న వివాదం
కలెక్టర్ వద్దకెళ్లి తెలుసుకో రేవంతూ..
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్

హైదరాబాద్, అక్టోబర్ 30: మియాపూర్ భూములను పేదల కోసం వినియోగించాలని, ఆ భూములమ్మి దందాలు చేస్తామంటే ఊరుకునేది లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మియాపూర్ భూములపై సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడారని, ఆ భూముల వివాదం 1995 నుంచి నలుగుతున్నదని రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి స్పష్టంగా చెప్పారని గుర్తుచేశారు. ఆ కలెక్టర్ వద్దకెళ్లి సీఎం రేవంత్‌రెడ్డి అసలు విషయాలు తెలుసుకోవాలని సూచించారు.

హైదరాబాద్ తెలంగాణ భవన్లో బీఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గ నేతలతో కలిసి గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కియోస్క్ నమూనాలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డి సీఎం కుర్చీలో కూర్చున్నా రియల్ ఎస్టేట్ వ్యాపారిలా వ్యవహరిస్తున్నారని చురకలు అంటించారు. కోర్టు తీర్పులను చూపుతూ ఒకరిపై బట్టకాల్చి మీద పడేస్తామంటే సహించబోమని చెప్పారు. దేశంలోనే అతిపెద్ద భూస్వామి రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. క్యూర్ పరిధిలోని 7 లక్షల ఎకరాలకు సీఎం గుత్తేదారుగా ఉన్నారని, ఎక్కడపడితే అక్కడ అప్పనంగా భూములను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. విద్య, వైద్యరంగాలతోపాటు రైతన్నల సమస్యలను రేవంత్ సర్కార్ పరిష్కరించడమే లేదని మండిపడ్డారు.

సాగు, తాగునీటి ఇబ్బందులు తీర్చడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. కర్ణాటక, యూపీల్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్కడి అధికార పార్టీలకు షాక్ తగిలిందని, తెలంగాణలోనూ కాంగ్రెస్, బీజేపీకి యువత కర్రుకాల్చి వాత పెట్టాలని పిలుపునిచ్చారు. విద్యావంతులు సామాజిక మాధ్యమాలకే పరిమితం కాకుండా.. ప్రజాక్షేత్రంలోకి వచ్చి గొంతెత్తాలని సూచించారు.

ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు

అమరావతి, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, పూర్తి పారదర్శకతతో నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఎన్నికల పరిశీలకులు, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం, పక్షపాత ధోరణికి తావులేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పించాలని సూచించారు. విజయవాడలోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి శుక్రవారం సీడీ ఎమ్ఏ డాక్టర్. పి. సంపత్ కుమార్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఎన్నికల పరిశీలకులు, పోలీసు కమిషనర్లు, డీఐజీలతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా, రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి డాక్టర్ ఏ. మల్లిఖార్జున, ఐజీ బి. రాజకుమారితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ, శాంతిభద్రతలు, రాజకీయ పార్టీల నుంచి అందుతున్న ఫిర్యాదులు, తదుపరి విడత ఎన్నికల సన్నద్ధత, పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లపై సమీక్షించారు. ఎన్నికల ప్రారంభ దశలో ఏడు జిల్లాల్లో జరిగిన ఘటనలు చోటుచేసుకోవడంతో పలు ఫిర్యాదులు అందాయని కమిషనర్ తెలిపారు. నామినేషన్ల దాఖలకు ఆటంకాలు కల్పించడం, అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేయకుండా అడ్డుకోవడం, ఎన్నికల సిబ్బందిపై ఒత్తిడి తీసుకురావడం వంటి అంశాలపై ఫిర్యాదులు అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదును సంబంధిత డీజీపీ, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లకు పంపించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్నట్లు తెలిపారు. న్యాయం జరగడమే కాదు.. జరిగినట్లు కనిపించాలి:

ఎన్నికల నిర్వహణలో నిష్పక్షపాత ధోరణి అత్యంత ముఖ్యమని, న్యాయం జరగడమే కాకుండా ప్రజలకు న్యాయం జరిగినట్లు స్పష్టంగా కనిపించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు. ఎన్నికల అక్రమాలు, అవకతవకలపై ఫిర్యాదులు అందినప్పుడు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని సూచించారు.

మనమిత్ర...ఇది జనమిత్ర

నారా లోకేష్‌లు అధికారులను ఆదేశించారు. దీనిపై స్పందించిన రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) అధికారులు మనమిత్ర ద్వారా తుపాన్ బాధిత ప్రాంతాల్లో ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చే సదుపాయాన్ని వెంటనే అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సేవలను ఉపయోగించుకోవాలని ప్రజలకు దానిపై విస్తృత అవగాహన కల్పించారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు విపత్తు వేళ మనమిత్ర సేవలను సద్వినియోగం చేసుకుని ఉపశమనం పొందారు. తమ ప్రాంతాల్లో నీళ్లు నిలిచిపోయాయని, చెట్లు కూలాయని, కరెంటు పునరుద్ధరించాలని, ఆహారం అందజేయాలని, మెడిసిన్స్ కావాలని, ఇతరత్రా పలు రకాల సమస్యలను ప్రభుత్వందృష్టికి తీసుకొచ్చి అత్యవసర సాయం పొందారు.

95 శాతానికిపైగా పరిష్కారం:

మనమిత్ర ద్వారా తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు శుక్రవారం సాయంత్రానికి 1500లకుపైగా సమస్యలను మనమిత్ర ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. మనమిత్ర ద్వారా వచ్చిన సమస్యలను 95 శాతంపైగా అధికారులు యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించారు. మనమిత్ర ద్వారా తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు షేర్ చేసిన ప్రతి సమస్యను ఆర్టీజీ కార్యదర్శి భాస్కర్ కాటంనేని, ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్‌లు స్వయంగా పర్యవేక్షించారు. వచ్చిన ప్రతి సమస్య నేరుగా ఆయా ప్రాంతాల్లోని స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యాలయాలకు చేరవేసి, ఆ సమస్య పరిష్కారం చేయాల్సిన అధికారులకు వెంటనే దాన్ని పంపి, వచ్చిన సమస్య వెంటనే పరిష్కరించేలా పర్యవేక్షించారు.

గోదావరి జిల్లాల నుంచే ఎక్కువ:

అర్నబ్ తుపాన్ తీవ్రత ఎక్కువగా ఉన్న గోదావరి జిల్లాల్లో ప్రజలు తుపాన్ వేళ మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ పెద్ద ఎత్తున ఉపయోగించుకున్నారు. కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి అత్యధికంగా ప్రజలు తమ ప్రాంతాల్ల తుపాన్ కారణంగా ఎదురైన సమస్యలను మనమిత్ర ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఉత్తరాంధ్ర జిల్లా నుంచి కూడా ఎక్కువగానే సమస్యలు వచ్చాయి. విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల నుంచి వందల సంఖ్యలో సమస్యలను ప్రజలు షేర్ చేసుకున్నారు.

వాట్సాప్ డీపీ స్టేటస్‌గానూ మనమిత్ర:

అర్నబ్ తుపాన్ సమయంలో ఆయా ప్రాంతాల్లో ప్రజలు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ నెంబరును తమ వాట్సాప్ డీపీ స్టేటస్ గా కూడా ప్రదర్శించారు. పలు వాట్సాప్ గ్రూపులు సైతం తమ డీపీ స్టేటస్‌గా మనమిత్రను పెట్టారు. ఫలితంగా విపత్తుల వేళ మనమిత్ర బాధితులందరికి చేరగలిగింది.

ఏపీకి వర్ష సూచన

అమరావతి, భీమోదయం: అండమాన్ సముద్రం, దానికి ఆనుకుని ఉన్న నికోబార్ దీవుల ప్రాంతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం శనివారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ సముద్ర పరిసరాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. అనంతరం రెండు రోజుల్లో పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ ఆంధ్రప్రదేశ్ తీరం వైపు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఆయా సముద్ర ప్రాంతాల్లోకి మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. రానున్న మూడు రోజుల పాటు దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శనివారంమన్యం, అల్లూరి, పోలవరం, కోనసీమ, పశ్చిమగోదావరి, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగతా జిల్లాల్లో చెదురుమదురుగా తేలికపాటి వర్షాలు కురవవచ్చని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఆదివారం

కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగతా జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవవచ్చని అంచనా వేసింది. సోమవారం తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగతా జిల్లాల్లో చెదురుమదురుగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవవచ్చని వెల్లడించింది.

ఎల్ నినో వెళ్లిపోయాక.. వర్షాలే వర్షాలు?

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా మారుమోగిపోతున్న పేరు ఎల్ నినో. ఎల్ నినోతో రుతుపవనాలు బలహీనపడి భారత్ లాంటి దేశాల్లో లోటు వర్షపాతం నమోదైంది. రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంటుందన్న అంచనాలు ఉన్నాయి. ఎల్ నినో ప్రభావం ఇంకా ముగిసిపోలేదని ఇప్పటికే ప్రపంచ వాతావరణ సంస్థ పేర్కొంది. రాబోయే నెలల్లో ఎల్ నినో ప్రభావం గరిష్ఠ స్థాయికి చేరుకోనుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకూ ఎల్ నినో ప్రభావం కొనసాగుతుంది. ఆ తరువాత మాత్రం కరువు తీరిపోయేలా వర్షాలు పడే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు..

పసిఫిక్ మహాసముద్రం అధిక ఉష్ణోగ్రతగల ఉపరితల జలాలు ఓవైపునకు చేరుకోవడాన్ని ఎల్ నినో అంటారు. ఇందుకు వ్యతిరేక దిశలో జలాలు కదిలితే దాన్ని లా నినా అంటారని నిపుణులు చెబుతారు. భూమధ్య రేఖ వెంబడి సముద్రంపై వీచే గాలులే జలాల కదలికలకు కారణమని నిపుణులు చెబుతున్నారు. ఇక ఎల్ నినో కారణంగా బలహీనపడే రుతుపవనాలు లా నినా కారణంగా బలపడతాయి. ఫలితంగా భారత్‌లో వానాకాలంలో సాధారణ స్థాయికి మించి వర్షపాతం నమోదవుతుంది.

హైదరాబాద్‌లో భారీ వర్షం

హైదరాబాద్ : దాదాపు నెలరోజుల పాటు వర్షాలు లేక ఉక్కపోతతో ఆగమైన హైదరాబాద్ నగర ప్రజలకు ఉపశమనం కలిగించేలా శుక్రవారం భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా వాతావరణం మేఘావృతమై ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. దాదాపు గంటపాటు కురిసిన వర్షంతో రోడ్లు జలమయమై జనజీవనం స్తంభించిపోయింది. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బంజారాహిల్స్, జూబ్లిహిల్స్, అమీర్‌పేట్, కూకట్‌పల్లి, మూసాపేట, నారాయణగూడ, మోహిదీ పట్నం, ఆసిఫ్ నగర్, జియాగూడ, అంబర్‌పేట , ఉప్పల్, బోడుప్పల్, రామంతపూర్, తార్నాక, కాచిగూడ, మణికొండ, షేక్‌పేట్, టోలిచౌకి, దిల్‌షుక్‌నగర్, సరూర్‌నగర్, పటాన్‌చెరు, అమీన్‌పూర్, బీహెచ్ఈఎల్‌లో వర్షం కురిసింది. కోఠి, అబిడ్స్, నాంపల్లి, హిమాయత్‌నగర్ భారీ వర్షం కురిసింది. మాదాపూర్ , హైటెక్‌సిటీ, కేపీహెచ్‌బీ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయ్యింది.

నిమ్స్ ఆస్పత్రిలో రెండో రోజు కొనసాగుతున్న అధికారుల తనిఖీలు

పంజాగుట్టలోని నిమ్స్ ఆస్పత్రిలో అవినీతి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఏకకాలంలో మూడు శాఖల అధికారులు తనిఖీలు చేపట్టారని తెలిసిందే. కాగా రెండో రోజు ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. గురువారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ), ఫుడ్ సేఫ్టీ, డ్రగ్స్ శాఖల అధికారులు సుమారు 15 గంటలపాటు తనిఖీలు చేపట్టారు.కాగా నిమ్స్ లో కింది స్థాయి ఉద్యోగుల నియామకాల్లో అక్రమాలు జరిగినట్టు ఆరోపణలు వచ్చాయి. నిమ్స్‌లో స్కిల్డ్, నాన్ స్కిల్డ్ కలిపి మొత్తం 540 మంది ఉద్యోగులను నియమించగా.. నియామకాల్లో అక్రమాలు జరిగినట్టు ఏసీబీకి సమాచారం అందినట్టు తెలుస్తోంది. నియామక ప్రక్రియలో భాగంగా ఒక్కొక్కరి నుంచి రూ.60 వేలు నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేశారని.. ఇన్‌పేషంట్ల వద్ద డబ్బులు వసూలు చేసుకోవాలని.. జీతంతోపాటు నెలకు రూ.30 వేలకు సంపాదించుకోవచ్చని చెప్పినట్టు ఆరోపణలు కూడా ఉన్నాయి.ఈ క్రమంలో ఏసీబీ చేపట్టిన సోదాల్లో సెక్యూరిటీ కాంట్రాక్ట్ టెండర్ వేయకుండా పాత సంస్థకే అప్పగించినట్టు గుర్తించింది.. నిమ్స్ అక్రమాల్లో లక్ష్మీ భాస్కర్ కీలక పాత్ర పోషించినట్టు ఏసీబీకి ఆధారాలు దొరికినట్టు సమాచారం.

ప్రపంచంలోనే అతిపెద్ద సైబర్ దాడి..

6.3 బిలియన్ డాలర్ల క్రిప్టో ఆస్తుల చోరీ



ప్రపంచంలోనే అతిపెద్ద సైబర్ దాడి బైనాన్స్ ఎక్స్ఛేంజ్‌ను కుదిపేసింది. సుమారు 6.3 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.56 వేల కోట్లకు పైగా) విలువైన క్రిప్టో ఆస్తులను హ్యాకర్లు దొంగిలించారు. ఈ దాడి వెనుక ఉత్తర కొరియాకు చెందిన హ్యాకింగ్ ముఠా ఉన్నట్లు అంతర్జాతీయ బ్లాక్‌చైన్ విశ్లేషణ సంస్థలు అనుమానిస్తున్నాయి. ఈ సైబర్ దాడి ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్ అయిన బైనాన్స్‌పై అక్టోబర్ 30న జరిగింది.

అమెరికాకు చెందిన టీఆర్ఎమ్ ల్యాబ్స్ సంస్థ ప్రకారం.. హ్యాకర్లు బైనాన్స్‌కు చెందిన 10 బ్లాక్‌చెయిన్ నెట్‌వర్క్‌ల్లోని వాలెట్ల నుంచి సుమారు 6.36 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ ఆస్తులను తరలించారు. ఈ లావాదేవీల్లో ఎక్కువ భాగం కేవలం 20 నిమిషాల్లోనే పూర్తి కావడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఈ దాడి వెనుక ఉత్తర కొరియాతో సంబంధాలున్న ట్రేడర్స్ ట్రైటర్ (అనే హ్యాకింగ్ బృందం ఉన్నట్లు టీఆర్ఎమ్ ల్యాబ్స్ అనుమానిస్తోంది. మరో ప్రముఖ బ్లాక్‌చెయిన్ విశ్లేషణ సంస్థ చైన్ అనాలిసిస్ కూడా ఇదే అభిప్రాయాన్ని వెల్లడించింది. ఈ బృందం గతంలోనూ భారీ క్రిప్టో దొంగతనాలకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. ముఖ్యంగా 2025 ఫిబ్రవరిలో బైబిట్ క్రిప్టో ఎక్స్ఛేంజ్‌లో జరిగిన 1.5 బిలియన్ డాలర్ల హ్యాకింగ్ ఘటనలోనూ ఇదే ముఠా ప్రమేయం ఉందని అమెరికా ఎఫ్‌బీఐ ఆరోపించింది. మరోవైపు, హ్యాకర్లు తరలించిన డిజిటల్ ఆస్తుల్లో సుమారు 3 బిలియన్ డాలర్లను భాగస్వామ్య సంస్థల సహకారంతో నిలిపివేసినట్లు బైనాన్స్ ప్రకటించింది. వినియోగదారుల నష్టాలను భర్తీ చేసేందుకు 6.34 బిలియన్ డాలర్లకు పైగా కంపెనీ నిధులను కేటాయించినట్లు వెల్లడించింది. ఈ పరిణామంతో అంతర్జాతీయ క్రిప్టో మార్కెట్‌లో గందరగోళం నెలకొంది. బిట్‌కాయిన్ ధర సుమారు 4 శాతం పడిపోగా.. ఈథర్ సహా ఇతర క్రిప్టో కరెన్సీలూ నష్టాలను చవిచూశాయి. అయితే, ఈ దాడికి ఉత్తర కొరియానే కారణమని ఇంకా అధికారికంగా నిర్ధారణ కాలేదు. ఈ ఘటన డిజిటల్ ఆస్తుల భద్రతపై మరోసారి తీవ్ర ప్రశ్నలు లేవనెత్తింది.

మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఎమ్మెల్సీ వర్ల రామయ్య తీవ్ర వ్యాఖ్యల



అమరావతి, అక్టోబర్ 30: వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఎమ్మెల్సీ వర్ల రామయ్య తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇటీవల జగన్, ఆ పార్టీ నేతలు చేసిన వ్యాఖ్యలపై ప్రశ్నల వర్షం కురిపించారు. నైతిక విలువలు లేని రాజకీయ పార్టీకి అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి అంటూ వ్యాఖ్యానించారు. వైసీపీ ఒక రాజకీయ పార్టీ కాదని.. అసాంఘీక శక్తులకు అడ్డా అని అన్నారు. దీనికి ముఠా నాయకుడు జగన్ అంటూ విరుచుకుపడ్డారు. ప్రజాస్వామ్యహితంగా ప్రజలకు సమన్యాయం అందించేందుకు రాజకీయ పార్టీ పెడతారు తప్ప.. జగన్ లాగా స్వార్థ రాజకీయల కోసం కాదని అన్నారు.

'రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా, నేను పులివెందుల వస్తా ఎన్నికలప్పుడు చేతులు మడుస్తా అంటే.. అరాచకం చేస్తాననేనా జగన్? ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికల సమయంలో చేతులు మడుస్తానని అటు ప్రజలను ఇటు పోలీసులను భయభ్రాంతులను చేయడం తగునా జగన్. మీ నాయకుడు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఎందుకు రాష్ట్రం వదిలి ఇతర రాష్ట్రాలకు పరారయ్యాడో సమాధానం చెప్పగలరా జగన్? మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మద్యం కుంభకోణం, కల్తీ మద్యం సరఫరా, స్వామి వారి లడ్డూ కల్తీ వీటన్నింటిలో అరెస్ట్ అయినా మీ దగ్గర పనిచేసిన నాయకులను చూసి కూడా మీది రాజకీయ పార్టీ అని ధైర్యంగా చెప్తారా జగన్' అంటూ ప్రశ్నలు సంధించారు. అంతేకాకుండా వైసీపీ నేత రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, మాజీ మంత్రి రోజా, ఎంపీ అవినాశ్ రెడ్డి కూడా పోలీసులను భయభ్రాంతులకు గురిచేసేలా వ్యాఖ్యలు చేశారని.. వాటికి ఏం సమాధానం చెబుతారంటూ జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.తల్లి, చెల్లిని నిర్లక్ష్యం చేసి రోడ్డునపడేసిన జగన్‌కు నైతిక విలువల గురించి మాట్లాడే హక్కు ఉందా అని ఎమ్మెల్సీ నిలదీశారు. జగన్, అతని పార్టీ నాయకులు వ్యవహరిస్తున్న తీరును, వారి వ్యాఖ్యల వీడియోలు తెప్పించుకుని ప్రెస్ క్లిప్పింగ్స్ చూసి.. ఆ పార్టీ గుర్తింపును రద్దు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఎమ్మెల్సీ వర్ల రామయ్య కోరారు.

ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా



ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. ఔషధ మొక్కలు, ప్రకృతి పరిరక్షణ అంశాలపై పుస్తకాన్ని రచించిన సురభి వాణీదేవిని అభినందించారు. 'ఘనం -- పి.వి. వనం' మొక్కలు, వృక్షాల ప్రాధాన్యం, వాటిలోని ఔషధ గుణాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. తులసి వంటి మొక్కల ఔషధ ప్రాధాన్యాన్ని, నిమ్మకాయ వంటి సహజ పదార్థాల రోజువారీ ఉపయోగాలను ప్రస్తావిస్తూ మన చుట్టూ అందుబాటులో ఉన్న వృక్ష సంపద గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. పది మంది కుమారులను పొందినంత పుణ్యం ఒక చెట్టును కాపాడటంలో ఉందనే నానుడిని ప్రస్తావిస్తూ.. మానవ మనుగడకు, పర్యావరణ సమతుల్యతకు చెట్లు ఎంతటి కీలకమో వివరించారు.

ప్రధానిగా ఆయన హయాంలో ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు, ప్రపంచీకరణ విధానాలు దేశాభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేశాయని పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్లతో భారత్ అనుసంధానమవడంతో పాటు పారిశ్రామిక, సాంకేతిక, వాణిజ్య రంగాల అభివృద్ధికి ఆ సంస్కరణలు పునాదులు వేశాయని గుర్తుచేశారు. ముఖ్యంగా సమాచార సాంకేతిక, టెలికమ్యూనికేషన్ రంగాల్లో భారత్ సాధించిన పురోగతిపై వాటి ప్రభావం ఉందన్నారు. పీవీ నరసింహారావు దూరదృష్టి, సమయోచిత నిర్ణయాలు, దేశానికి అందించిన సేవలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు.

అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే క్రమంలో పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని గవర్నర్ సూచించారు. అభివృద్ధి పనుల కోసం చెట్లను తొలగించాల్సి వస్తే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని అన్నారు. పచ్చదనాన్ని పెంపొందించడం, ప్రకృతి సంపదను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యతగా పేర్కొన్నారు. ఔషధ మొక్కల విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించడంతో పాటు పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించడంలో ఈ పుస్తకం అర్థవంతమైన ప్రయత్నమని అభిప్రాయపడ్డారు.

పుస్తక రచయిత్రి, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి మాట్లాడుతూ ప్రకృతి భగవంతుడు ప్రసాదించిన అపురూపమైన వరమన్నారు. అభివృద్ధి పేరుతో చెట్లను నరికివేయడం, పర్యావరణాన్ని కలుషితం చేయడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతిని కాపాడుకోవడం, పర్యావరణ సమతుల్యతను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని సూచించారు.

కాంగ్రెస్‌తోనే కరవు కాటకాలు:

రేవంత్ సర్కారుపై భగ్గుమన్న గులాబీ దళం



హైదరాబాద్ : రాష్ట్రంలో నెలకొన్న వర్తమాన పరిస్థితులపై బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అధికార కాంగ్రెస్ పార్టీపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఇది కాలం తెచ్చిన 'ఎల్-నినో' కాదని, పాలకుల పట్టింపులేని తనంతో దాపురించిన 'కాంగ్రెస్-నినో' అని నిప్పులు చెరిగారు. సాగునీరు అందక బీటలు వారుతున్న పంట పొలాలు, చుక్క నీటికి నగరంలో సైతం ట్యాంకర్ల కోసం ఎదురుచూసే దుస్థితి... వెరసి అన్నదాతలను, సామాన్యులను పట్టిపీడిస్తున్న ఈ గండం వెనుక అసలు లోపమెవరిది? పాలనా వైఫల్యమా లేక పథక రచన లోపమా? గోదావరి పాలు... కన్నీటి పాలు: తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, మేడిగడ్డ వద్ద 25 వేల క్యూసెక్కుల నీరు దిగువకు వృథాగా పోతున్నా ఎత్తిపోసే ఆలోచన చేయట్లేదని ఆరోపించారు. "నిజం గడప దాటేలోపే అబద్ధం ఊరంతా చుట్టివచ్చింది" అన్న రీతిలో ప్రాజెక్టులపై తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. ఇప్పటికైనా నిద్ర మేల్కొని పంటలను కాపాడాలని, ఎండిపోయిన ప్రతి ఎకరాకు రూ.50,000 నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుబంధును నిర్లక్ష్యం చేస్తూ సాగును సంక్షోభంలోకి నెట్టారని ధ్వజమెత్తారు.సదస్సులు కాదు.. సమస్యల పరిష్కారం ముఖ్యం: ఎమ్మెల్యే డాక్టర్ కె. సంజయ్ మాట్లాడుతూ, కేసీఆర్ పాలనలో మిగులు విద్యుత్ సాధించిన తెలంగాణలో నేడు కరెంట్ కోతలు మొదలయ్యాయని పేర్కొన్నారు. పరిశ్రమలకు విద్యుత్, ప్రజలకు తాగునీరు అందించలేని స్థితిలో 'గ్లోబల్ సమ్మిట్' నిర్వహించడం కంటితుడుపు చర్యేనని విమర్శించారు. చేతగానితనం కప్పిపుచ్చుకునేందుకు హౌస్ అరెస్టులతో ప్రతిపక్షాల గొంతు నొక్కడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ చిరుమళ్ల రాకేష్ కుమార్ పాల్గొన్నారు.

పండుగ సీజన్‌లో తగ్గిన ఫోన్లు, టీవీల అమ్మకాలు..

దుకాణాల్లో పేరుకుపోయిన స్టాక్.. కంపెనీల కీలక నిర్ణయం !!

దసరా, దీపావళి వంటి పెద్ద పండుగల వేళ.. కొత్త మొబైల్ ఫోన్ కొనాలని, ఇంట్లో టీవీ మార్చుకోవాలని చాలామంది భావిస్తుంటారు. ఈ సమయంలో కంపెనీలు కూడా భారీ డిస్కౌంట్లు, ప్రత్యేక ఆఫర్లతో వినియోగదారులను ఆకర్షిస్తాయి. కానీ ఈసారి పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది. పండగల సీజన్‌లోనూ స్మార్ట్‌ఫోన్లు, టీవీల అమ్మకాలు ఆశించిన స్థాయిలో జరగలేదు. దీంతో తయారీ సంస్థలు కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నాయి. రానున్న రెండు మూడు నెలల్లో ఉత్పత్తిని ఎప్పటితో పోలిస్తే 20 శాతం వరకు తగ్గించాలని భావిస్తున్నాయి. మరోవైపు మార్కెట్లో అమ్ముడుపోని స్టాక్ పేరుకుపోవడం కంపెనీలకు కొత్త సవాలుగా మారింది.

20 శాతం వరకు తగ్గనున్న ఉత్పత్తి!

ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం.. మొబైల్ ఫోన్లు, టీవీల తయారీ సంస్థలు వచ్చే రెండు మూడు నెలల్లో ఉత్పత్తిని ప్రణాళికాబద్ధమైన స్థాయితో పోలిస్తే 20 శాతం వరకు తగ్గించే అవకాశం ఉంది. ఈ పండగ సీజన్‌లో గత ఏడాదితో పోలిస్తే యూనిట్ల వారీగా అమ్మకాలు దాదాపు 25 శాతం పడిపోయినట్లు పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి.సాధారణంగా పండగల సమయంలో డిమాండ్ భారీగా ఉంటుందనే అంచనాతో కంపెనీలు ముందుగానే పెద్ద మొత్తంలో ఉత్పత్తులను తయారు చేస్తాయి. రిటైల్ దుకాణాలు, ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్‌ఫామ్‌లకు సరిపడా స్టాక్ పంపిస్తాయి.

ఆదిలాబాద్‌కు ఏముఖం పెట్టుకుని వస్తారు..

కేటీఆర్‌పై కవిత ధ్వజం



ఆదిలాబాద్, అక్టోబరు 30 : బీఆర్ఎస్, మాజీ మంత్రి కేటీఆర్‌పై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత (ఖుఖుఖుఖ్ము) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు (శుక్రవారం) ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లిలో జరిగిన పాంచజన్య సంకల్ప సభలో కవిత పాల్గొని ప్రసంగించారు. ఎల్లుండి ఆదిలాబాద్‌లో జరిగే బీఆర్ఎస్ గర్జనపై ఆమె హాట్ కామెంట్స్ చేశారు. అది గర్జన కాదని... తర్జన భర్జన అని ఎద్దేవా చేశారు. అది సిద్దిపేట బాబు- సిరిసిల్ల బాబు మధ్య జరుగుతున్న తర్జన భర్జన అని సెటైర్లు గుప్పించారు. అధికారంలో ఉన్నప్పుడు ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమను ఎందుకు తెరిపించలేదని కేటీఆర్‌ను ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉండి ఆ పరిశ్రమను ఎందుకు కాపాడలేక పోయారని నిలదీశారు. కాగజ్ నగర్ ప్రైవేట్ కాగితపు పరిశ్రమను తెరిపించిన కేటీఆర్.. ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ రంగ పరిశ్రమను ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు.

రుగుతా.. ఈటల సంచలన వ్యాఖ్

ఏ ముఖం పెట్టుకుని ఆదిలాబాద్‌లో రైతు గర్జన పెడుతున్నారో కేటీఆర్ చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. చనాఖా- కొరాటా బ్యారేజీకి అదనంగా పెట్టిన రూ. 1700ల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయో చెప్పాలని పట్టుబట్టారు. నాటి జిల్లా మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, జోగు రామన్న తిన్నారా..? లేకపోతే నాటి ఇరిగేషన్ మంత్రిగా ఉన్న వ్యక్తి జేబుల్లోకి వెళ్లాయో..? చెప్పాలని ప్రశ్నించారు. పరిశ్రమ మంత్రిగా దేశ విదేశాలు తిరిగిన కేటీఆర్... వెనుకబడ్డ ఆదిలాబాద్ జిల్లాలో టెక్స్‌టైల్స్ పార్క్‌ను ఎందుకు పెట్టలేదో చెప్పాలని సవాల్ చేశారు. తన ప్రశ్నలకు జవాబు చెప్పిన తర్వాతనే.. కేటీఆర్ ఆదిలాబాద్ రైతు గర్జనకు రావాలని కవిత ఛాలెంజ్ చేశారు.

చీరాల మున్సిపాలిటీలో కూటమి జయకేతనం ఖాయం

- ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య చైర్‌పర్సన్ అభ్యర్థిని హానీ
- స్పందన, కౌన్సిలర్ల గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం

చీరాల అక్టోబర్ 31

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలవుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధి ప్రతి వార్డుకూ చేరాలంటే రాబోయే పురపాలక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఎం.ఎం. కొండయ్య పిలుపునిచ్చారు.

చీరాల మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిని హానీ స్పందనతో పాటు కూటమి కౌన్సిలర్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పట్టణంలో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ అబ్జర్వర్ జంగా కృష్ణమూర్తి, చీరాల అబ్జర్వర్ చిలకలూరిపేట ఏఎంసీ షేక్ కరీముల్లా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చెప్పాం చేస్తున్నాం అన్న స్పష్టమైన విధానంతో ప్రజల ముందుకు వచ్చిందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామన్న ధైర్యంతోనే గర్వంగా ఓట్లు అడుగుతున్నామని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల్లోనూ కూటమిని గెలిపించడం ద్వారానే పట్టణాభివృద్ధికి నిధులు సజావుగా అందుతాయని, సంక్షేమ



పథకాలు వేగంగా కొనసాగుతాయని పేర్కొన్నారు.

అనంతరం పరిశీలకులు, స్థానిక నాయకులు మాట్లాడుతూ చీరాల పట్టణాన్ని ఎలాంటి రాజకీయ రగడలు లేని ప్రశాంతమైన, సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దడమే కూటమి లక్ష్యమని తెలిపారు. ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య సమన్వయంతో చీరాల మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవడమే కాకుండా, మెజారిటీ వార్డుల్లో కూటమి జెండా ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

నాయకులు, కార్యకర్తల నినాదాలతో ప్రచార ప్రాంతమంతా కోలాహలంగా మారింది. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి పార్టీల నేతలు, స్థానిక ప్రముఖులు, మిత్రపక్షాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో మహిళా నాయకులు పాల్గొన్నారు.

డెంగ్యూ, మలేరియా, నివారణ చర్యలు పై విసతృత అవగాహన కార్యక్రమం - ఎన్. ఏ. ప్రసాద్



ఏలూరు జిల్లా అక్టోబర్ 30

ఏలూరు జిల్లా పరిధిలోని చింతలపూడి మలేరియా సబ్ యూనిట్ పరిధి లో ఉన్న సచివాయాల్లో,ప్రభుత్వ వసతి గృహాలు, కాలేజీలు, హైస్కూల్విద్యార్థులు కు , సంచార జాతులవారికి, అర్నాబ్ తుఫాను అనంతరం కీటక జనిత వ్యాధులు ప్రభాలుకుండా విసతృత అవగాహన చర్యలు చేపట్టమని, వైద్యులు సహకారం తో వైద్య సిబ్బందిని గ్రామాల్లో జ్వరాలు నివారించుటకు సర్వే టీంలు ఏర్పాటు చేశామని, లార్వా నిర్మూలాన కొరకు ఆంటీలార్వాల్ ఆపరేషన్, ఫాగ్గింగ్, వాటర్ ట్యాంక్ క్లీనింగ్, క్లోరినేషన్ అపరిశుభ్రత ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ జరిగించుట కొరకు మండలం డెవలప్మెంట్ అధికారులతో మాట్లడడం జరిగిందని, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఎన్.ఏ. ప్రసాద్ తెలిపారు కీటక జనిత వ్యాధులు నివారణ లో భాగంగా ఈ రోజు యర్రగుంటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న రేచర్ల గ్రామంలో లో జరిగిన ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని ప్రసాద్ తనిఖీ చేసారు. అనంతరం హైస్కూల్ లో విద్యార్థులుకు కీటకజనిత వ్యాధుల నివారణ పై అవగాహన కలిపించారు. మలేరియా హెల్త్ అసిస్టెంట్ కె. శ్రీనివాసరావు, ఎమ్ పి హెచ్ ఎ లు యు. రాజారావు, విజయలక్ష్మి, లిల్లీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వినుకొండలో కూటమి భారీ రోడ్ షో..

- 36 వార్డులూ మనవే : ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ
- అభివృద్ధే మా ప్రధాన లక్ష్యం.. చైర్మన్ అభ్యర్థి షమీంఖాన్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి



వినుకొండ అక్టోబర్ 30 పట్టణంలో కూటమి ఆధ్వర్యంలో బైక్, ఆటోలతో భారీ రోడ్ షో నిర్వహించారు. గంగినేని కళ్యాణ మండపం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ... స్థూపం, చెక్ పోస్ట్, బోసు బొమ్మ సెంటర్, హనుమన్ నగర్, బస్టాండ్ మీదుగా తిరిగి స్థూపం, కళ్యాణ మండపం వరకు సాగింది.ఈ రోడ్ షోలో 36 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు, చైర్‌పర్సన్ అభ్యర్థితో కలిసి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. జీవీ మాట్లాడుతూ వినుకొండలోని 36 వార్డుల్లోనూ కూటమి అభ్యర్థులదే విజయమని, ప్రతి ఒక్కరూ కూటమి బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. వైసీపీకి ఓటు వేస్తే మురికి పోదని, ఆ పార్టీ బీ-ఫామ్ ఇచ్చిన వారిలో రౌడీలు, గుండాలు ఉన్నారని మండిపడ్డారు. తప్పుడు ప్రచారాలకు పాల్పడితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి షమీంఖాన్ భారీ మెజార్టీతో గెలుపొందేలా ప్రజలు సహకరించాలని కోరారు. 36 వార్డుల సమగ్ర అభివృద్ధే కూటమి ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, పరిశీలకులు మానుకొండ శివప్రసాద్ ,జనసేన నాయకులు నాగశ్రీను రాయల్ ,నిశ్శంకరావు శ్రీనివాసరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

చీఫ్ విప్ ప్రచార రథం డ్రైవర్ పై హత్యాయత్నం..

- ఆసుపత్రిలో పరామర్శించిన చీఫ్ విప్ జీవీ



వినుకొండ అక్టోబర్ 30

పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్డులో గల లాడ్జి వద్ద ప్రభుత్వ చీఫ్ విప్ ప్రచార రథం డ్రైవర్ మహమ్మద్ ఖాన్ పై వైసిపి మూకలు హత్యాయత్నానికి పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడి వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహమ్మద్ ఖాన్ ను చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పరామర్శించి, ఆయన కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జీవీ మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేందుకే ఈ పన్నాగం పన్నారని, పట్టణ ప్రజలు ఓటు వేయకుండా ఉండేందుకే ఇలాంటి గొడవలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. బొల్లా అరాచకాలే దీనికి కారణమని, దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని సంబంధిత అధికారులను చీఫ్ విప్ జీవీ ఆదేశించారు.

నవ్యాంధ్ర నిర్మాణమే లక్ష్యంగా ఎన్ ఆర్ ఐ లు

వినుకొండ అక్టోబర్ 30 (

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, పునర్నిర్మాణంలో ప్రవాసాంధ్రులు భాగస్వాములు కావడానికి సిద్ధంగా ఉన్నారని ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ఎన్.ఆర్.ఐ విభాగాధ్యక్షులు నల్లదిమ్ము కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో నవ్యాంధ్ర నిర్మాణమే లక్ష్యంగా భారీ పెట్టుబడులు పెట్టడంతో పాటు స్థానిక యువతకు ఐటీ, పారిశ్రామిక రంగాల్లో విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రధాన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వినుకొండ పట్టణంలోని ప్రెస్ క్లబ్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో శరవేగంగా మెరుగు పడుతున్న మౌలిక వసతులు, రోడ్ల అభివృద్ధిని చూసి ప్రవాసాంధ్రులు గర్విస్తున్నారు. కేవలం మాతృభూమిని సందర్శించడమే కాకుండా, ఇక్కడ కంపెనీలు నెలకొల్పి యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఎన్.ఆర్.ఐ లు భారీ పెట్టుబడులతో ముందుకు వస్తున్నారని తెలిపారు. గత వైఎస్సార్సీపీ పాలనలో రెడ్డి సామాజికవర్గం తీవ్ర ఆవేదనకు గురైందని ఆయన విమర్శించారు. రోశయ్య, కేవీపీ రామచంద్రరావు వంటి సీనియర్ నాయకులకు జరిగిన



అవమానాలను ప్రస్తావిస్తూ, ఆత్మాభిమానంతోనే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, విజయసాయి రెడ్డి, బాలినేని శ్రీనివాసరెడ్డి వంటి నేతలు ఆ పార్టీని వీడారని తెలిపారు. రెడ్డి సోదరులు తమ భవిష్యత్తు కోసం ఆలోచించాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం మైనారిటీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు నిజమైన సాధికారత అందిస్తోందని తెలిపారు. ఏపీజే అబ్దుల్ కలాంని దేశ రాష్ట్రపతిని చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడుదేనని గుర్తుచేశారు. రాబోయే స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో (ఎన్.డీ.ఏ) కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కృష్ణారెడ్డి కోరారు. గత వైసీపీ ప్రభుత్వం కేవలం 'బటన్లు' నొక్కడమే అభివృద్ధిగా చూపించగా, నేటి కూటమి ప్రభుత్వం సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల ద్వారా యువత చేతికి 'కీబోర్డులు' అందిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. శ్రీసిటీ విస్తరణ, అనంతపురంలో కియా మోటార్స్, విశాఖలో గూగుల్ ఎఐ హబ్, భోగాపురం ఎయిర్‌పోర్ట్ వంటి భారీ ప్రాజెక్టులు రాష్ట్ర రూపురేఖలను మారుస్తున్నాయని కొనియాడారు. వినుకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే జీవీ. ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, గోనుగుంట్ల లీలావతి నాయకత్వంలో అభివృద్ధి వేగంగా జరుగుతోందన్నారు. స్థానిక ఎన్నికల్లో ఎన్.డీ.ఏ అభ్యర్థులను గెలిపించడంతో పాటు, 2029లో జీవీ. ఆంజనేయులుని నాలుగోసారి అఖండ మెజారిటీతో గెలిపించు కోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు కోసం, ధర్మం వైపు నిలబడి ఎన్.డీ.ఏ కూటమికి ప్రజలంతా అండగా నిలవాలని కృష్ణారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో యేరువ వెంకటేశ్వరరెడ్డి, పగడాల చిన్న కోటిరెడ్డి, యదాల శంకర్రావు, గోసు శ్రీనివాసరావు, దారా కోటయ్య, దాసరి సురేష్,తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలుతో ఎన్ఆర్ఐ వింగ్ ఆత్మీయ సమ్మేళనం

వినుకొండ అక్టోబర్ 30

?నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలతో గుంటూరులోని ఆయన స్వగృహంలో ఆస్ట్రేలియా అండ్ న్యూజిలాండ్ ఎన్ఆర్ఐ వింగ్ ప్రతినిధులు, స్థానిక నాయకులు ప్రత్యేకంగా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ?ఈ భేటీలో ఆస్ట్రేలియా అండ్ న్యూజిలాండ్ ఎన్ఆర్ఐ వింగ్ ప్రెసిడెంట్ నల్లదిమ్ము కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వినుకొండ రూరల్ పరిధిలో గెలుపొందిన ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు ఎంపీని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా వినుకొండ మండలం ఎంపీటీసీ ఏరువ నాగలక్ష్మి, ఆమె భర్త ఏరువ సుబ్బరామిరెడ్డి ఎంపీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆస్ట్రేలియా, అమెరికా దేశాల్లో ఉన్నత విద్యనభ్యసించిన ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మాతృదేశ సేవకోసం రాజకీయాల్లోకి రావడం, ఆయన కమ్యూనికేషన్ స్కిల్స్, కార్యదక్షత ఎంతో ఆదర్శనీయమని ఎన్ఆర్ఐ వింగ్ కొనియాడింది. విద్యావంతుడైన నాయకుడికి అవకాశం కల్పించిన టీడీపీ అధిష్టానానికి అభినందనలు తెలిపారు. ఎంపీ స్ఫూర్తితోనే ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, కెనడా, యూకే, యూఎస్ఏ వంటి దేశాల్లో స్థిరపడిన



ఎన్ఆర్ఐలు కూడా స్వగ్రామాల అభివృద్ధి కోసం రాజకీయాల్లోకి వచ్చి సేవ చేయడానికి సిద్ధమవుతున్నట్లు వెల్లడించారు. రానున్న 2029 ఎన్నికల్లో రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు లకు రికార్డు స్థాయి మెజారిటీ అందిస్తామని నాయకులు స్పష్టం చేశారు.భవిష్యత్తులో ఎంపీని కేంద్ర మంత్రి పదవిలో చూడాలని ఎన్ఆర్ఐ వింగ్ ఆకాంక్షించింది. ప్రజా ప్రతినిధులను అభినందించిన ఎంపీ, రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. వినుకొండ రూరల్ అభివృద్ధికి ఎంపీ నిధుల ద్వారా పూర్తి సహకారం అందిస్తానని, నియోజకవర్గ సమస్యలపై ఎప్పుడైనా నేరుగా వచ్చి కలవ వచ్చని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ ప్రతినిధులతో పాటు ఏరువ వెంకటేశ్వరరెడ్డి, ఏరువ చెన్నసుబ్బారెడ్డి, పగడాల చెన్నకోటిరెడ్డి, ఏరువ సుబ్బరామిరెడ్డి మరియు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బాపట్లలో పూరి గుడిసెకు అగ్నిప్రమాదం

సకాలంలో స్పందించి ఆర్పిన ఫైర్ సిబ్బంది
తప్పిన పెను ప్రమాదం
- భారీగా ఆస్తి నష్టం నివారణ
సిబ్బందిని అభినందించిన స్థానికులు

బాపట్ల, అక్టోబర్ 30

బాపట్ల పట్టణం రైలుపేట 4వ వార్డులో శుక్రవారం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించింది. స్థానికుడు కేసన వెంకటేశ్వర్లు నివాసముంటున్న పూరి గుడిసెకు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుని ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. గుడిసె కావడంతో క్షణాల్లో మంటలు ఉధృతరూపం దాల్చి పక్కనున్న ఇళ్లకు వ్యాపించే పరిస్థితి నెలకొంది.దీంతో భయాందోళనకు గురైన స్థానికులు వెంటనే బాపట్ల అగ్నిమాపక శాఖ కేంద్రానికి సమాచారం అందించారు. సమాచారం అందిన వెనువెంటనే అగ్నిమాపక శాఖ కేంద్ర అధికారి జి. రామ సిద్ధార్థ నేతృత్వంలో ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలు మరింతగా విస్తరించకుండా చుట్టుపక్కల ప్రాంతాలను రక్షిస్తూ, తీవ్రంగా శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు.సకాలంలో రంగంలోకి దిగి మంటలను ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పిందని, పక్కనున్న ఇళ్లకు మంటలు చేరకుండా భారీ ఆస్తి నష్టాన్ని నివారించగలిగారని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ రెస్క్యూ ఆపరేషన్‌లో సమర్థవంతంగా పనిచేసి ప్రమాదాన్ని అరికట్టిన ఫైర్ సిబ్బంది వి. వసంతరావు, ఎ. వీరయ్య, ఎం. పుష్పరాజు, కె. నాగయ్యల పనితీరును అగ్నిమాపక




అధికారులు, కాలనీవాసులు ప్రత్యేకంగా అభినందించారు.

ధర్మవరంలో ప్రఖ్యాత్ డెంటల్ హాస్పిటల్ ప్రారంభం
ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యాధునిక దంత వైద్య సేవలు.

- సామాన్య,మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో చికిత్సలు

ధర్మవరం అక్టోబర్ 30 దంత వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదు: ఫౌండర్ నాగరాజు..సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణ ప్రజలకు ఆధునిక దంత వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రఖ్యాత్ డెంటల్ హాస్పిటల్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. డాక్టర్ అభిషేక్,డాక్టర్ అలేఖ్య ఆధ్వర్యంలో ఈ హాస్పిటల్‌ను ప్రారంభించి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు,సిబ్బంది,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హాస్పిటల్ ఫౌండర్ నాగరాజు మాట్లాడుతూ రెండేళ్ల క్రితం అనంతపురం నగరంలోని సాయినగర్‌లో ప్రఖ్యాత్ డెంటల్ హాస్పిటల్‌ను ప్రారంభించామని, అక్కడ ప్రజల నుంచి మంచి స్పందన లభించడంతో ప్రస్తుతం ధర్మవరం పట్టణంలో రెండో బ్రాంచ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధర్మవరం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా ఆధునిక దంత వైద్య సేవలను స్థానికంగానే అందించాలనే ఉద్దేశంతో ఈ బ్రాంచ్‌ను ప్రారంభించినట్లు వివరించారు.ప్రస్తుత కాలంలో దంత సమస్యలు ఎదురైనప్పుడు నాణ్యమైన వైద్యం కోసం ఇతర పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని,అలాంటి ఇబ్బందులను తొలగించి ధర్మవరంలోనే అన్ని రకాల దంత చికిత్సలు అందించాలన్నదే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అత్యాధునిక వైద్య పరికరాల సహాయంతో దంత పరీక్షలు,చికిత్సలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా సామాన్య,మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.ఈ హాస్పిటల్‌లో పళ్ల వరుసను సరిచేసే ఆర్థోడాంటిక్ చికిత్సలు,దంత ఇంప్లాంట్లు,కోల్పోయిన పళ్ల స్థానంలో శాశ్వత దంతాల ఏర్పాటు,క్రౌన్లు,బ్రిడ్జిలు,కృత్రిమ దంతాల అమరిక వంటి వివిధ రకాల సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. అదేవిధంగా చిగుళ్ల వ్యాధులకు చికిత్స,రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్ ద్వారా సహజ దంతాలను కాపాడటం,పళ్ల నొప్పులకు అవసరమైన చికిత్సలు కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు.అంతే కాకుండా జనరల్ డెంటల్,కాస్మెటిక్ డెంటల్ వైద్య సేవలతో పాటు పళ్లను శుభ్రపరచడం,పళ్లపై మరకలను తొలగించడం,పళ్లను తెల్లగా మార్చడం,చిరునవ్వును మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దే ప్రత్యేక చికిత్సలు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు.

ప్రతి ఒక్కరికీ అవసరమైన దంత వైద్య సేవలను ఒకే చోట అందించేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ధర్మవరం పట్టణ ప్రజలు దంత సమస్యలు వచ్చినప్పుడు అనంతపురం,బెంగళూరు వంటి ఇతర ప్రాంతాలకు వెళ్లి సమయం,డబ్బు ఖర్చు చేసుకోవాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే ఆధునిక వైద్య సేవలు పొందవచ్చని నాగరాజు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు అందరికీ అందుబాటులో ఉండే విధంగా చికిత్సలు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు.దంత సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలని హాస్పిటల్ ఫౌండర్ నాగరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ధర్మవరం పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ప్రఖ్యాత్ డెంటల్ హాస్పిటల్ అందిస్తున్న వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.



చీరాలలో వైఎస్సార్‌సీపీ జోరు

పలు వార్డుల్లో ముమ్మర ఎన్నికల ప్రచారం



చీరాల అక్టోబర్ 30
చీరాల మున్సిపాలిటీ ఎన్నికల సమరంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని మరింత ముమ్మరం చేసింది. ప్రచారంలో భాగంగా ఈరోజు పట్టణంలోని 2, 9, 12, 41, 42, 43, మరియు 44వ వార్డుల్లో పార్టీ ముఖ్య నేతలు, అభ్యర్థులు విస్తృతంగా పర్యటించారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి డాక్టర్ ఇస్తర్ల షెర్లి నేతృత్వంలో ఈ ప్రచార కార్యక్రమం సాగింది. ఆయా వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు పులి అఖిల 2వ వార్డు తిరువీధుల లక్ష్మి 9వ వార్డు నల్లమల్లి వెంకట సుబ్బారావు 12వ వార్డ , కొండ్రు రవీంద్ర 41వ వార్డు బిక్కి రాజు 42వ వార్డు, తొట్టెంపూడి మేరీమ్మ 43వ వార్డు, మేరుగా శ్రీకాంత్ 44వ వార్డు తో కలిసి నేతలు వార్డుల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు అభ్యర్థులకు ఘన స్వాగతం పలికారు. ఈ ప్రచార పర్వంలో వైఎస్సార్‌సీపీకి చెందిన వివిధ విభాగాల ప్రతినిధులు, సీనియర్ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ఏలూరు జిల్లా అక్టోబర్ 30 ఏలూరు జిల్లా పోలవరం నియోజకవ ర్గంలోని జీలుగుమిల్లి మండల ంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గౌడ సంఘం నాయకులతో సమావే శమ య్యారు. అనంతరం జీలుగుమిల్లి, పి. రాజవరం గ్రామాల్లో కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జీలుగుమిల్లి మండలం జెడ్పీటీసీ అభ్యర్థి కుంజా నాగమణి, జీలుగుమిల్లి ఎంపీటీసీ అభ్యర్థిని కారం సుజాత, తాటి ఆకులగూడెం ఎంపీటీసీ అభ్యర్థిని జాస్తి హేమ విజయానికి కూటమి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపునిచ్చారు.
స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగుతాయని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని కూటమి అభ్యర్థులకు ప్రజలు తమ మద్దతు ఇవ్వాలని కోరారు.
అనంతరం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి కూటమి అభ్యర్థుల విజయానికి మద్దతు కోరుతూ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, కూటమి నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనసేన కార్యదర్శి గెడ్డమనగు రవి, జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, రూపా సత్యనారాయణ, కోలా మధు, చిర్రి వెంకటేశ్వరరావు, చిర్రి శ్రీనివాస్, కూరం వెంకటేష్, ఉలవల శివ, నరేంద్ర, ఉలవల ముత్యం, కొప్పుల కృష్ణమోహన్, చిట్టిబొమ్మ సతీష్, కక్కిరాల మురళి, మధు, జాస్తి సత్యనారాయణ, గుడిపాటి పుల్లారావు, సూరిశెట్టి మహేష్ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి పొత్తు ధర్మాన్ని అందరూ పాటించాలి
- పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి రవి.

కుటమి పొత్తు ధర్మాన్ని బ్రస్టు పట్టించే షాడో .....? ఏలూరు జిల్లా అక్టోబర్ 30 ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గంలోని టీ నర్సాపురం మండలంలో కూటమిలో కుమ్ములాట... పరిపాటిగా మారిందా...! ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఐక్యత కూటమిగా బిజెపి టిడిపి జనసేన పొత్తులో భాగంగా రాష్ట్ర రాజకీయాలను సైతం ఏకతాటిపై తీసుకువచ్చి.. సఖ్యతను నిలబెడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఒక విధంగా ఉంటే టీ నర్సాపురం మండలంలో మాత్రం ప్రధమ రోజు నుంచే.

కూటమిలో... కుమ్ములాటలు... యధాతంగా మారాయా.....?

దీనికి నిదర్శనంగా ఈ మండలంలో రిజర్వేషన్ ప్రకారం టి నరసాపురం ఎంపీపీ ఓసీ జనరల్ అవ్వడంతో మండల కూటమి నాయకులు అందరూ సమావేశం అయి ఎంతో కాలంగా పార్టీలో ఉంటూ పార్టీకి కష్టపడి పని చేసే వ్యక్తి కి ఏకగ్రీవంగా ప్రతిపాదించిన వ్యక్తి పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి జయ్యవరపు శ్రీరామ్మూర్తి అని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి రవి అన్నారు. శుక్రవారం స్థానిక విజయలక్ష్మి దియేటర్ వద్ద మండల పార్టీ అధ్యక్షులు నాయుడు రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.....! కూటమిలో భాగంగా ,రిజర్వేషన్ ప్రకారం ఎంపీపీ ఓసీ జనరల్ అవ్వడంతో కార్యకర్తలం అందరూ కలసి ఎంతో కాలంగా పార్టీకి నిష్పత్తపాతంగా నిష్పత్తపాతంగా పనిచేస్తున్న అజాత శత్రువు జయ్యవరపు శ్రీరామ్మూర్తి అని ఏకగ్రీవంగా నిర్ణయించడం.జరిగిందన్నారు అందుకు అంగీకరించి నేడు ఎంపీపీ తనకే కావాలంటూ ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. గత శాసన సభ ఎన్నికల్లో పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పై దుర్భాషలాడి పోలవరం టిక్కెట్ జనసేనకు ఇస్తే దానిపై పార్టీకి వ్యతిరేకంగా ధర్నాలు చేసిన కొందరు వ్యక్తుల వలన మండలంలో టీడీపీ పార్టీకి విలువ లేకుండా పోతుందని అవేదన వ్యక్తం చేశారు. అనంతరం రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఎంపీపీ ఓసీ జనరల్ అవ్వడంతో నాయకులు శ్రీరామ్మూర్తి ఇంటివద్ద ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎంపీపీ శ్రీరామ్మూర్తి అని ఒప్పుకొని ఈరోజు గ్రూపు రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.

నేడు గ్రూపు రాజకీయాలు చేస్తూ తనకు ఎంపీపీ కావాలని అడగడం సిగ్గుచేటు

పార్టీ ప్రతిపక్షంలో ఉండగా పారిపోయి పార్టీకి దూరంగా ఉండి ఇప్పుడు పార్టీ అధికారంలోకి రాగానే పదవికోసం పార్టీని మండలంలో అప్రతిష్ట పాలు చేస్తున్న నాయకులకు కొంచెం అయినా మనస్సాక్షి ఉండాలని అవేదన వ్యక్తం చేశారు.జనసేన మండల పార్టీ అధ్యక్షులు అడపా నాగరాజు మాట్లాడుతూ కూటమి ప్రకారం టీడీపీ కి 10, జనసేనకు 6 ,బిజెపికి 1 సీటు కేటాయించాలని నిర్ణయం జరిగిందని దానికి తూట్లు పొడుస్తూ మండలంలో జనసేనకు టిక్కెట్ ఇవ్వవద్దని ధర్నా చేసిన వ్యక్తులు ఈరోజు కూటమి ఐక్యత దెబ్బ తీయాలని,



ప్రవర్తిస్తున్నారని పొత్తులో భాగంగా కూటమి నేతలు ఏకగ్రీవంగా ఎంపీపీ అభ్యర్థి శ్రీరామ్మూర్తి అని నిర్ణయం తీసుకోవడం జరిగిందని.

కుదరని కూటమి సయోధ్య... టీ నర్సాపురం మండల కూటమి పార్టీల మండల అధ్యక్షులు.

పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు, నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సమక్షంలో ఒప్పుకొని అప్పుడు ఆయన అభ్యంతరం తెలపక పోగా నేడు తనకు ఎంపీపీ కావాలని అడగడం ఆశ్చర్యం వేస్తుందన్నారు. అయినా కూటమి ధర్మం ప్రకారం అన్ని ఎంపీపీ స్థానాలు కూటమి కైవసం చేసుకునేలా కృషి చేస్తాము అని తెలిపారు కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు బొంతు సత్యనారాయణ,నాళం కాశి, ఆదిత్య, కొరివి శ్రీ కాంత్, భూక్యా వేణులతో పాటు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

పోలీస్ అంటే నిత్య విద్యార్థి: బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్

- **విధులు నిష్పక్షపాతంగా, అంకితభావంతో నిర్వహించాలి**
- **సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని సైబర్ నేరాలను అడ్డుకోవాలి**
- **చీరాల, రేపల్లె మున్సిపల్ ఎన్నికల విధుల్లో 74 మంది నూతన కానిస్టేబుళ్లు**







బాపట్ల అక్టోబర్ 30పోలీస్ విధుల్లో నిరంతరం నేర్చుకుంటూ ముందుకు సాగాలని, పోలీస్ అంటే నిత్య విద్యార్థి అని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ పేర్కొన్నారు. కఠిన శిక్షణను పూర్తి చేసుకుని ప్రకాశం, పల్నాడు జిల్లాల నుంచి బాపట్ల జిల్లాకు వచ్చిన 74 మంది నూతన పోలీస్ కానిస్టేబుళ్లతో శనివారం బాపట్లలోని సాయి ప్యాలెస్ ఫంక్షన్ హాలులో ఆయన ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కానిస్టేబుళ్ల విద్యార్హతలు, వ్యక్తిగత వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఎంతో కష్టపడి, క్రమశిక్షణతో సాధన చేసి ఉద్యోగం సాధించిన కానిస్టేబుళ్లు రానున్న రోజుల్లో పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలను మరింత పెంచేలా విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం పోలీస్ శాఖలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం గణనీయంగా పెరిగిందని, ప్రతి ఒక్కరూ స్మార్ట్ పోలీసింగ్ అప్లికేషన్లపై పట్టు సాధించాలని సూచించారు. పెరుగుతున్న సైబర్ నేరాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన నైపుణ్యాలను ఎప్పటికప్పుడు అలవర్చుకోవాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. బీటెక్, ఎంటెక్, ఎంఎస్సీ, డిగ్రీ వంటి ఉన్నత విద్యార్హతలు కలిగిన వారు తమ పరిజ్ఞానాన్ని పోలీస్ విధుల్లో సమర్థవంతంగా వినియోగించుకోవాలని అభినందించారు.
నవంబర్ 1వ తేదీన చీరాల, రేపల్లె మున్సిపాలిటీలలో జరగనున్న ఎన్నికల విధుల నిమిత్తం ఈ 74 మంది నూతన కానిస్టేబుళ్ల సేవలను వినియోగించనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఎన్నికల సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ, ఉన్నతాధికారుల ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ బాధ్యతలను నిర్వర్తించాలని స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఎల్. సుధాకర్, బాపట్ల డీఎస్పీ సీహెచ్. చంద్రమౌళి, ఏఆర్ డీఎస్పీ పి. కృష్ణంరాజు, ఎస్బీ సీఐ నారాయణ, టౌన్ సీఐ రాంబాబు, ఆర్ఐలు మౌలుద్దీన్, శ్రీకాంత్, ప్రదీప్ తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

రాఘవేంద్రరావు మరదలు, జగపతిబాబు చెల్లెలు..



గుంటూరు మేయర్ అభ్యర్థికి సినీ ప్రముఖుల మద్దతు గుంటూరు కార్పొరేషన్ మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ కుటుంబ నేపథ్యంపై ఆసక్తికర సమాచారం వెలుగుచూసింది. దీఎ: ఒబజ్ఝుఎఅ ణవంఎ । 30 ళాషి 2026 3:22 ూావీ ళాష్ఠుతీవ: రాఘవేంద్రరావు మరదలు, జగపతిబాబు చెల్లెలు.. గుంటూరు మేయర్ అభ్యర్థికి సినీ ప్రముఖుల మద్దతు గుంటూరు కార్పొరేషన్ మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ కుటుంబ నేపథ్యంపై ఆసక్తికర సమాచారం వెలుగుచూసింది. ఆమె విజయాన్ని కాంక్షిస్తూ ఇద్దరు సినీ ప్రముఖులు వీడియో సందేశాలు విడుదల చేశారు. ఆ ఇద్దరూ లక్ష్మీ అపర్ణకు దగ్గర బంధువులుగా చెబుతున్నారు. లక్ష్మీ అపర్ణను గుంటూరు మేయరుగా గెలిపించాలని దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు, ప్రముఖ హీరో జగపతిబాబు ప్రత్యేకంగా వీడియోలు విడుదల చేశారు. రాఘవేంద్రరావు, మేయర్ అభ్యర్థి లక్ష్మీ అపర్ణ భర్త కోవెలమూడి రవీంద్ర సోదరులుగా చెబుతున్నారు. అదేవిధంగా లక్ష్మీ అపర్ణ తనకు సోదరి అంటూ స్వయంగా జగపతిబాబు వెల్లడించారు. ూతీఱఅటఅఘ్ఱిశ్రీ ×ఱ్వశ్రీఅస్త్రవఅఎవ బంవరూతీఱఅటఅఘ్ఱిశ్రీ ×ఱ్వశ్రీఅస్త్రవఅఎవ బంవం ూశ్రీంశీ =ఘ్ఱఎ – యుద్ధానికి ముందే సమాధులు.. అమెరికా సైన్యం అసాధారణ కసరత్తు వెనుక అసలు కథ గుంటూరు టీడీపీ నేత, మాజీ మేయర్ రవీంద్ర అలియాస్ నాని రాజకీయాల్లో చాలా సీనియర్. అయినప్పటికీ ఆయన బంధుత్వంపై గుంటూరు వాసులకు తప్ప రాష్ట్రంలో ఇతర ప్రాంతాల వారికి తెలియదు. తొలిసారిగా ప్రత్యక్ష ఎన్నికల పోరులో రవీంద్ర కుటుంబం దిగడంతో ఆయన బంధువులు బయటకు వస్తున్నారు. కోవెలమూడి లక్ష్మీ అపర్ణను గెలిపించాలని కోరుతున్నారు. ఇందులో సినీ ప్రముఖులు అయిన రాఘవేంద్రరావు, జగపతిబాబు విడుదల చేసిన వీడియోలు తెగ వైరల్ అవుతున్నాయి. ూశ్రీంశీ =ఘ్ఱఎ – మేము కూడా అంతే ఆర్గానిక్ ఎలక్షన్స్ కు వెళుతున్నాం! ూఎజవతీఅంవఎవఱ్ గుంటూరు ప్రజలకు విన్నపం నా చెల్లి లక్ష్మీ అపర్ణ మేయరుగా పోటీ చేస్తున్నారని జగపతిబాబు విడుదల చేసిన వీడియో ఆకట్టుకుంటోందని చెబుతున్నారు. ప్రజలు చాలా తెలివైన వారని, ఎవరిని గెలిపించాలో వారికి బాగా తెలుసు అన్న జగపతిబాబు గత ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించినట్లుగానే లక్ష్మీ అపర్ణను గెలిపించాలని కోరారు. నా చెల్లికి మంచి మనసు ఉంది. సమర్థురాలు అంటూ ఆయన కితాబునిచ్చారు. ఇక జగపతిబాబు చెల్లెలుగా లక్ష్మీ అపర్ణను పరిచయం చేయడంతో వారి మధ్య బంధుత్వంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

వేమిరెడ్డి దంపతుల గుప్పెట్లో నెల్లూరు..



వేమిరెడ్డి దంపతుల గుప్పెట్లో నెల్లూరు.. టీడీపీలో హాట్ టాపిక్ నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ రాజకీయాల్లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతుల ప్రాధాన్యం ఒక్కసారిగా పెరిగిపోయిందనే టాక్ నడుస్తోంది. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి ఒకేసారి ఎంపీ, ఎమ్మెల్యే పదవులను చేపట్టిన వేమిరెడ్డి దంపతులు ప్రస్తుతం జిల్లా రాజకీయాలను శాసిస్తున్నట్లుగా చెబుతున్నారు. ప్రధానంగా ఎంపీ వేమిరెడ్డికి జిల్లా పార్టీ బాధ్యతలు అప్పగించారని, మంత్రులు, ఎమ్మెల్యేలు అంతా ఆయన చెప్పినట్లే నడుచుకోవాలని పార్టీ హైకమాండ్ కూడా సూచించినట్లుగా చెబుతున్నారు. దీంతో జిల్లాలో వేమిరెడ్డి మాటకు ఎదురు లేకుండా పోయిందని అంటున్నారు. దీనికి తాజా ఉదాహరణగా మేయర్, జడ్పీ చైర్మన్ అభ్యర్థుల ఎంపిక అద్దం పడుతోందని అంటున్నారు. ూశ్రీంశీ =ఘ్ఱఎ – యుద్ధానికి ముందే సమాధులు.. అమెరికా సైన్యం అసాధారణ కసరత్తు వెనుక అసలు కథ నెల్లూరు మేయరుగా రూప్ కుమార్ యాదవ్, జడ్పీ చైర్మనుగా పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి ఎంపిక వెనుక ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఉన్నారనే ప్రచారం జిల్లా రాజకీయాలను హీటెక్కిస్తోంది. రూప్ కుమార్ యాదవ్ పేరును అధికారికంగా ఖరారు చేయగా, జడ్పీ చైర్మనుగా పోలంరెడ్డి పేరును ఇంకా ప్రకటించాల్సివుందని చెబుతున్నారు. అయితే ఎంపీ వేమిరెడ్డి దంపతుల అండదండలు ఉండటంతో పోలంరెడ్డి పేరు ప్రకటించడం లాంఛనమే అంటున్నారు. మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి తన కుమారుడికి గత ఎన్నికల్లో కోవూరు టికెట్ ఆశించారు. అయితే వారికి కాదని వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి పార్టీ టికెట్ ఇచ్చింది. అప్పట్లో తన విజయానికి సంపూర్ణ సహకారం అందించిన పోలంరెడ్డి రుణం తీర్చుకోవాలనే ఆలోచనతో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పట్టుబట్టి మరీ పోలంరెడ్డికి జడ్పీ చైర్మనుగా ఎంపిక చేసేలా పావులు కదిపారని అంటున్నారు. ూశ్రీంశీ =ఘ్ఱఎ – మేము కూడా అంతే ఆర్గానిక్ ఎలక్షన్స్ కు వెళుతున్నాం! ూఎజవతీఅంవఎవఱ్ నిజానికి జడ్పీ చైర్మన్ పదవికి టీడీపీలో తీవ్ర పోటీ నెలకొందని ప్రచారం జరిగింది. మాజీ ఎమ్మెల్యేలు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వంటేరు వేణుగోపాలరెడ్డి, కంభం విజయరామరెడ్డి ఈ పదవిని ఆశించారు.

ఐడీబీఐ ప్రైవేటీకరణపై రాహుల్ విమర్శలకు ఆర్థికమంత్రి నిర్మలా స్ట్రాంగ్ కౌంటర్



ఐడీబీఐ బ్యాంక్ వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణపై కేంద్రం, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం మొదలైంది. ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేటీకరణ చేయడం ద్వారా ఉద్యోగులతో పాటు, దేశం నష్టపోతుందన్న రాహుల్ విమర్శలను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తిప్పికొట్టారు. కాంగ్రెస్ హయాంలోనే ప్రభుత్వరంగ బ్యాంకులు నిర్వీర్యమయ్యాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతల అండతోనే కింగ్‌ఫిషర్, వీడియోకాన్, ఏబీజీ షిప్‌యార్డ్‌లకు వేల కోట్ల రుణాలు మంజూరయ్యా యని ఆమె తీవ్రంగా విమర్శించారు.నాడు పలుకుబడి ఉన్నవారికి 'ఫోన్‌బుక్'.. సామాన్యులకు 'రూల్‌బుక్' ఉండేవని ఆర్థికమంత్రి ఎద్దేవా చేశారు. 1957 ముంద్రా స్కామ్ నుంచి యూపీఏ హయాం వరకు బ్యాంకుల్లో రాజకీయ జోక్యాన్ని ఆమె ప్రస్తావించారు. సంజయ్ గాంధీ సన్నిహితులకు రుణాలు ఇవ్వనందుకే 1976లో నాటి ఎస్‌బీఐ చైర్మన్ ఆర్.కె. తల్వార్‌ను తొలగించారని ఆరోపించారు. కాంగ్రెస్ నేతల ఒత్తిడితో ఇచ్చిన రుణాల వల్లే ఐడీబీఐ బ్యాంక్ తీవ్ర నష్టాల్లో కూరుకుపోయిందని.. రూ.25 వేల కోట్ల మూలధనంతో ఎన్డీయే ప్రభుత్వమే ఐడీబీఐని గాడిలో పెట్టిందని పేర్కొన్నారు. ఐడీబీఐ వాటా విక్రయంలో పూర్తి పారదర్శకత పాటించామని.. రెండో విడత బిడ్డింగ్‌లో ఐడీబీఐ విలువ రూ.3,917 కోట్లు పెరిగిందని నిర్మాలా సీతారామన్ వెల్లడించారు. రాఫెల్ వ్యవహారంలాగే ఐడీబీఐ విషయంలోనూ రాహుల్ ఆరోపణలు తేలిపోతాయని ఎద్దేవా చేశారు. రూ.52,878 కోట్లకు ఐడీబీఐలో 60.72% వాటాను ఫెయిర్‌ఫాక్స్ సంస్థకు విక్రయించేందుకు ఇటీవల కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని..

ఈ ఒప్పందంలో భాగంగా కేంద్రం 30.48 శాతం, ఎల్ఐసీ 30.24 శాతం వాటాను విక్రయించనున్నట్లు మంత్రి వెల్లడించారు.

సింగరేణి కార్మికులకు మరో తీపి కబురు



హైదరాబాద్, అక్టోబరు 30 సింగరేణి కార్మికులకు యాజమాన్యం మరో తీపి కబురు చెప్పింది. దీపావళి బోనస్ ఇస్తున్నట్లు ప్రకటించింది. నవంబర్ 5వ తేదీన కార్మికుల ఖాతాల్లో బోనస్ జమ చేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఒక్కో కార్మికుడికి గరిష్ఠంగా రూ.1,10,250లు బోనస్ ఇస్తున్నట్లు వెల్లడించింది. దీపావళి బోనస్ కోసం రూ.419 కోట్లను చెల్లిస్తున్నట్లు పేర్కొంది. దీని ద్వారా సుమారు 38 వేల మంది కార్మికులకు లబ్ధి చేకూరనుంది. తెలంగాణ డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో ఈ బోనస్‌ను చెల్లిస్తున్నట్లు సింగరేణి యాజమాన్యం ప్రకటించింది. చీజఔూ ఉద్యోగులకు మాత్రమే దీపావళి బోనస్‌ను వర్తింపజేస్తున్నట్లు యాజమాన్యం స్పష్టం చేసింది.అధికారులకు ఈ బోనస్ వర్తించదని స్పష్టం చేసింది. కనీసం 30 రోజులు పనిచేసిన కార్మికులకు ఈ బోనస్‌ను అర్హతగా వర్తింపజేసింది. పని దినాల ఆధారంగానే బోనస్ లెక్కింపులు చేయనుంది. పూర్తి అర్హత ఉన్నవారికి గరిష్ఠ మొత్తం చెల్లించనుంది. దసరా, దీపావళి బోనస్‌లతో కార్మికులకు నెల రోజుల్లోనే భారీ నగదు ప్రయోజనం కలగనుంది. రెండు బోనస్‌ల రూపంలో ఒక్కో కార్మికుడికి సగటున రూ.2.65 లక్షల వరకు లబ్ధి చేకూరనుంది. రెండు బోనస్‌ల కోసం సింగరేణి నుంచి మొత్తం సుమారు రూ.1,020 కోట్ల చెల్లింపులు చేయనుంది. సింగరేణి కార్మికులకు పండుగ కానుకగా నెల రోజుల్లోనే రూ.2.65 లక్షల సగటు బోనస్‌ను సింగరేణి యాజమాన్యం ఇవ్వనుంది.

షర్మిల కుమార్తె పెళ్లికి జగన్ శత్రువులే వస్తారు

మాజీ మంత్రి పేర్ని నాని సంచలన వ్యాఖ్యలు వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కుమార్తె వైఎస్ అంజలి రెడ్డి వివాహంపై మరొకసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. దీఎ: ఒబజ్ఝుఎఅ్ఱాశీశ్రీఱ్ఱఅఘ్ఱిశ్రీ ణవంఎ । 30 ళాషి 2026 5:58 ూావీ ళాష్ఠుతీవ: షర్మిల కుమార్తె పెళ్లికి జగన్ శత్రువులే వస్తారు: మాజీ మంత్రి పేర్ని నాని సంచలన వ్యాఖ్యలు వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కుమార్తె వైఎస్ అంజలి రెడ్డి వివాహంపై మరొకసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బెంగళూరులోని యలహంక ప్యాలెస్‌లో షర్మిల తన కుమార్తె పెళ్లి నిర్వహించాలనుకోవడంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అభ్యంతరం తెలపడం వెనుక ఉన్న అసలు కారణాలను ఆయన స్పష్టం



చేశారు. ఆ పెళ్లికి వచ్చే వారంతా జగన్ శత్రువులేనని, అలాంటి పరిస్థితుల్లో యలహంక ప్యాలెస్‌లో వివాహం జరిపితే ఆయనకు భద్రతాపరమైన సమస్యలు ఎదురవుతాయని పేర్ని నాని వ్యాఖ్యానించారు. ూశ్రీంశీ =ఘ్ఱఎ – యుద్ధానికి ముందే సమాధులు.. అమెరికా సైన్యం అసాధారణ కసరత్తు వెనుక అసలు కథ గత కొద్దిరోజులుగా అంజలీరెడ్డి వివాహంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. యలహంకలోని తన నివాసంలో కుమార్తె వివాహం చేయాలని షర్మిల భావించగా, ఆ ఇల్లు తనదంటూ మాజీ సీఎం జగన్మోహనరెడ్డి అభ్యంతరం వ్యక్తం చేస్తూ షర్మిలకు లేఖ రాసిన విషయం తెలిసిందే. దీనిపై తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగు తోంది. అయితే మాజీ సీఎం జగన్మోహనరెడ్డిని రాజకీయ ప్రత్యర్థులు టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పిస్తుండగా, మీడియా సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి పేర్ని నాని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల కుమార్తె అంజలిరెడ్డి వివాహం విషయంలో చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా అగ్గిరాజేశాయని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఆయన మరోసారి షర్మిల ఇంట్లో జరగనున్న పెళ్లిపై కామెంట్స్ చేయడం తీవ్ర దుమారం రేపే అవకాశం ఉందని అంటున్నారు.

మిడ్‌టర్మ్ ఎన్నికలు.. ట్రంప్‌నకు షాక్ తప్పదా?

అమెరికాలో జరగనున్న మిడ్‌టర్మ్ ఎన్నికల్లో దక్షిణాసియా సంతతి ప్రజలు అధ్యక్షుడు ట్రంప్ సారథ్యంలోని అధికార రిపబ్లికన్ పార్టీకి షాక్ ఇచ్చేలా ఉన్నట్టు తాజాగా వెలుగులోకి వచ్చింది. టెక్సాస్‌లో జరగనున్న సెనేట్ ఎన్నికలతో పాటు గవర్నర్ రేసులో దక్షిణాసియా వారు ప్రతిపక్ష డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థుల వైపు మొగ్గు చూపుతున్నట్టు ఓ సర్వేలో తేలింది. సౌత్ ఏషియన్ అమెరికన్ ఓటర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ టెక్సాస్ ఎడ్యుకేషన్ ఫండ్, యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా శాన్‌డియేగో సంయుక్తంగా ఈ సర్వేను నిర్వహించాయి.సర్వే ప్రకారం, దక్షిణాసియా సంతతికి చెందిన ఓటర్లలో 66 శాతం మంది సెనేట్ రేసులో నిలిచిన డెమోక్రటిక్ అభ్యర్థి జేమ్స్

టెలరీకో వైపు మొగ్గు చూపారు. కేవలం 21 శాతం మందే అధికార రిపబ్లికన్ పార్టీకి చెందిన కెన్ పాక్స్‌టన్‌కు మద్దతు పలికారు. ఇక గవర్నర్ రేసులో పోటీపడుతున్న డెమోక్రటిక్ అభ్యర్థి జీనా హినొజోసాకు 63 మంది మద్దతు పలకగా అధికార రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి గ్రెగ్ ఆబట్‌కు 27 మంది అనుకూలంగా ఉన్నారు.

కారణాలు ఇవీ..గత ఏడాది కాలంగా టెక్సాస్‌లో



అనేక విద్వేషపూరిత ఘటనలు జరిగాయని సర్వేలో పాల్గొన్న 58 శాతం మంది చెప్పారు. ఆన్ లైన్ వేధింపులు, ప్రార్థనా స్థలాల వంటి వాటిని టార్గెట్ చేశామన్న బెదిరింపులు ఎక్కువయ్యాయని చెప్పారు. జాతి, మతం, యాస ఆధారిత విద్వేషం ఎదుర్కొన్నట్టు సర్వేలో పాల్గొన్న వారు చెప్పారు. దక్షిణాసియా వారు బయటివారని, ఆక్రమణదారులని సంబోధించిన ఉదంతాలు కూడా చూశామని 64 శాతం మంది చెప్పారు. 'పాలకులే ద్వేషానికి ఆజ్యం పోస్తే ప్రజల్లో అభద్రతాభావం పెరుగుతుంది. ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకం సడలుతుంది' అని ఓ దక్షిణాసియా సంతతి వ్యక్తి హెచ్చరించారు. రాజకీయంగా కూడా తమకు ఆదరణ దక్కడం లేదని సర్వేలో పాల్గొన్న వారు చెప్పారు. ప్రజాప్రతినిధులు తమ సమస్యలను పూర్తిగా అర్థం చేసుకోలేకపోతున్నారని సర్వేలో పాల్గొన్న 64 శాతం మంది చెప్పారు. తమకు రాజకీయంగా పలుకుబడి చాలా స్వల్పమని 54 శాతం మంది తెలిపారు. పౌర స్పృహ కలిగిన ఓ వర్గం రాజకీయంగా వెలివేతకు గురవుతున్న వైనం సర్వేలో కనబడుతోందని యూసీ శాన్‌డియేగో ఇమిగ్రేషన్ పాలసీ కేంద్రం ఫౌండింగ్ డైరెక్టర్ టామ్ కే వాంగ్ పేర్కొన్నారు.



ధరల పెంపుపై ప్రకటన..

బ్రిటానియా కంపెనీ షేర్లు పతనం

ఎఫ్ఎమ్‌సీజీ దిగ్గజం బ్రిటానియా ఇండస్ట్రీస్ తన ఉత్పత్తుల ధరలు పెంచేందుకు నిర్ణయించింది. ఈ విషయాన్ని తాజాగా తన మదుపర్లకు తెలిపింది. 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ధరల పెంపు ఉంటుందని పేర్కొంది. ఈ క్రమంలో కంపెనీ షేర్లు 5 శాతం మేర పతనమయ్యాయి. ప్రస్తుతం 4.99 శాతం నష్టంతో రూ.5,524 వద్ద ట్రేడవుతోంది.

ఇక 2025-26 ఆర్థిక సంవత్సరం జనవరి-మార్చి త్రైమాసికంలో తమ నికర లాభాం 21.2 శాతం మేర పెరిగి రూ.678 కోట్లకు చేరినట్టు కూడా కంపెనీ నిన్న ప్రకటించింది. యూఎస్-ఇరాన్ యుద్ధ ప్రభావం ఈ ఆర్థిక సంవత్సరంలో తమపై ఉండదని కూడా బ్రిటానియా వెల్లడించింది. ఇక ఈక్విటీ షేర్లపై కంపెనీ రూ.90.50 డివిడెండ్‌ను ప్రకటించింది. మొత్తం రూ.407.88 కోట్లను షేర్ హోల్డర్‌లకు పంపిణీ చేసినట్టు కూడా పేర్కొంది.

మరో ఎఫ్ఎమ్‌సీజీ దిగ్గజం డాబర్ ఇండియా కూడా తమ ఉత్పత్తుల ధరలు పెంచే విషయమై ఆలోచిస్తున్నట్టు జాతీయ మీడియాలో వార్తలు వెలువడ్డాయి. 4 శాతం మేర ధరల పెంపుపై యోచిస్తున్నట్టు సమాచారం. ముడి సరకుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో డాబర్ ఇండియా ధరల పెంపుపై యోచిస్తున్నట్టు తెలుస్తోంది.

పసిడి ప్రియులకు షాక్..

నేడు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..



అంతర్జాతీయ భౌగోళిక, రాజకీయ అనిశ్చితి దృష్ట్యా ద్రవ్యోల్బణం నుంచి రక్షణ కల్పించే ఉత్తమ సాధనంగా పెట్టుబడిదారులు బంగారాన్ని భావిస్తున్నారు. దీంతో పసిడిని ఒక ముఖ్యమైన పెట్టుబడి మార్గంగా ఎంచుకుంటున్నారు. ఈ మేరకు కొన్ని రోజులుగా బంగారం ధరలు పెరుగుతూ కొనుగోలుదారులకు షాక్ ఇస్తున్నాయి. ఈరోజు (శుక్రవారం) గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం భారతదేశంలో 24 క్యారెట్ల గ్రాము బంగారం ధర రూ.15,301 ఉండగా.. 22 క్యారెట్ల పసిడి రేటు రూ.14,026కి చేరుకుంది. ఇక, 18 క్యారెట్ల గ్రాము గోల్డ్ ధర రూ.11,476గా ఉంది.

దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,53,160 ఉండగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.1,40,410కి చేరింది. ఆర్థిక రాజధాని ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,53,010 ఉండగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రేటు రూ.1,40,260గా ఉంది. ఇక, హైదరాబాద్, విజయవాడ నగరాల్లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,53,010కి చేరుకోగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.1,40,260కి చేరుకుంది. వెండి ధరల విషయానికి వస్తే.. ఢిల్లీ, ముంబైలో గురువారం రోజుతో పోలిస్తే కిలో వెండి ధర రూ.100 పెరిగి రూ.2,70,100కి చేరుకుంది. హైదరాబాద్, విజయవాడ నగరాల్లో కేజీ వెండి ధర రూ.100 తగ్గి రూ.2,74,900గా ఉంది.

గమనిక: బంగారం, వెండి ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. కాబట్టి కొనుగోలు చేసే ముందు ఒకసారి ధరలను చెక్ చేసుకోవలసిందిగా సూచన.

రోజూ మీరు చేసే ఈ చిన్న తప్పులే పేగుల ఆరోగ్యాన్ని

క్షీణించేలా చేస్తాయి.. జాగ్రత్తలు తప్పనిసరి..

ఇప్పటి జీవనశైలిలో గట్ హెల్త్ లేదా జీర్ణాశయ ఆరోగ్యం గురించి అవగాహన వేగంగా పెరుగుతోంది. ఎందుకంటే పేగుల ఆరోగ్యం కేవలం జీర్ణక్రియకే పరిమితం కాదు. శరీర రోగనిరోధక శక్తి, మానసిక స్థితి, శక్తి స్థాయిలు, చర్మ ఆరోగ్యం వంటి అనేక అంశాలపై ఇది ప్రభావం చూపుతుంది. అయితే సోషల్ మీడియాలో కనిపించే ప్రతి గట్ ఫ్రెండ్లీ సలహా నిజంగా ఉపయోగకరమై ఉండకపోవచ్చని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇటీవల నిపుణులు వెల్లడించిన వివరాల ప్రకారం, చాలా మంది ప్రతిరోజూ పాటించే కొన్ని సాధారణ అలవాట్లు పేగుల ఆరోగ్యాన్ని నెమ్మదిగా దెబ్బతీస్తాయని చెబుతున్నారు. చాలా మందికి ఇవి తెలియకుండానే అలవాట్లుగా మారిపోయాయని పేర్కొంటున్నారు. పేగుల ఆరోగ్యాన్ని దెబ్బతీసే రోజువారీ అలవాట్ల గురించి వారు వివరిస్తున్నారు.

మరీ అధికంగా ఫైబర్ వద్దు..


చాలామంది ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఒక్కసారిగా అధిక ఫైబర్ ఉన్న ఆహారాన్ని తీసుకోవడం ప్రారంభిస్తారు. కానీ ఇలా అకస్మాత్తుగా ఫైబర్ పరిమాణం పెంచితే పొట్ట ఉబ్బరం, గ్యాస్, అసౌకర్యం వంటి సమస్యలు తలెత్తవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. క్రమంగా ఫైబర్ పరిమాణాన్ని పెంచడం ఉత్తమమని చెబుతున్నారు. అలాగే బరువు పెరుగుతామనే భయంతో కొందరు అన్ని రకాల ఫ్యాట్స్‌ను ఆహారంలో నుంచి పూర్తిగా తొలగిస్తారు. అయితే ఆరోగ్యకరమైన కొవ్వులు పేగుల పొరను బలంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. గింజలు, అవకాడో, నెయ్యి వంటి మంచి కొవ్వులను పరిమితంగా తీసుకోవడం అవసరమని సూచిస్తున్నారు.

ఒకే రకం ఆహారం రోజూ వద్దు..

అదే విధంగా రోజూ ఒకేరకం ఆహారాన్ని పదే పదే తినడం కూడా గట్ హెల్త్‌కు మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. పేగుల్లో ఉండే మంచి బ్యాక్టీరియా వైవిధ్యమైన ఆహారంతోనే సమతుల్యంగా పెరుగుతాయి. అందుకే కూరగాయలు, పండ్లు, ధాన్యాలు, పప్పులు వంటి విభిన్న ఆహారాలను తీసుకోవడం అవసరమని సూచిస్తున్నారు. అంతేకాకుండా భోజనాన్ని కార్బోహైడ్రేట్స్‌తో ప్రారంభించడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ముందు ఫైబర్ లేదా ప్రోటీన్ ఉన్న ఆహారం తీసుకుని, తర్వాత కార్బోహైడ్రేట్స్ తీసుకోవడం జీర్ణక్రియకు మంచిదని సూచిస్తున్నారు.

ప్రోటీన్ బార్స్, షేక్స్‌ను పక్కన పెట్టండి..

ఇక సౌకర్యవంతంగా ఉంటాయని భావించి చాలామంది ప్రోటీన్ బార్లు, షేక్స్‌ను తరచూ తీసుకుంటున్నారు. కానీ వీటిలో చాలా వరకు అధికంగా ప్రాసెస్ చేసిన పదార్థాలు ఉండే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇవి గట్ హెల్త్‌పై ప్రతికూల ప్రభావం చూపవచ్చని హెచ్చరిస్తున్నారు.



ఆరోగ్యకరమైన ఆహారం తీసుకున్నా, ప్రతిరోజూ భోజనం చేసే సమయాలు మారుతూ ఉంటే జీర్ణవ్యవస్థ గందరగోళానికి గురవుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. పేగులు ఒక నిర్దిష్ట సమయానికి అలవాటు పడతాయి కాబట్టి, సమయపాలన చాలా ముఖ్యమని పేర్కొంటున్నారు. అదే విధంగా తిన్న వెంటనే పడుకోవడం కూడా జీర్ణక్రియను మందగింపజేస్తుంది. భోజనం తర్వాత కొంతసేపు నిటారుగా కూర్చోవడం లేదా నడవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఇది ఆహారం సులభంగా జీర్ణమవడంలో సహాయపడుతుంది.

ఈ విధంగా ఈ సూచనలు గట్ హెల్త్ కోసం కఠినమైన డైట్స్ అవసరం లేదని స్పష్టం చేస్తున్నాయి. ప్రతిరోజూ చిన్నచిన్న ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించడం ద్వారా పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.

కేవలం 7 రోజుల పాటు ధ్యానం చేస్తే ఎన్నో ఉపయోగాలు.

మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ధ్యానం కీలక పాత్ర పోషిస్తుందని ఎన్నో అధ్యయనాలు ఇప్పటికే వెల్లడించాయి. ఇప్పుడు తాజాగా వెలుగులోకి వచ్చిన మరో పరిశోధన డీప్ మెడిటేషన్‌పై మరిన్ని ఆసక్తికరమైన విషయాలను బయటపెట్టింది. కేవలం ఏడు రోజుల పాటు లోతైన ధ్యానం చేస్తే మెదడు పనితీరులో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటాయని ఈ అధ్యయనం చెబుతోంది. ముఖ్యంగా మెదడు నాడీ వ్యవస్థ పనితీరు మెరుగుపడటంతోపాటు రక్త సంబంధిత జీవక్రియలపై కూడా దీని ప్రభావం ఉంటుందని పరిశోధకులు వెల్లడించారు. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా శాన్‌డియాగో నిర్వహించిన ఈ అధ్యయనం ప్రకారం, ధ్యానం, మైండ్-బాడీ టెక్నిక్స్ కలిపి చేసిన ఏడు రోజుల ప్రత్యేక కార్యక్రమం మెదడు కార్యకలాపాలు, శరీర జీవక్రియలలో కొలిచే స్థాయిలో మార్పులు తీసుకువచ్చిందని గుర్తించారు. ఈ ఫలితాలను కమ్యూనికేషన్స్ బయాలజీ జర్నల్‌లో ప్రచురించారు.

రోగ నిరోధక వ్యవస్థ చురుగ్గా..

పరిశోధనలో పాల్గొన్న వారిలో మెదడు నాడీ వ్యవస్థలో కొత్త మార్పులు కనిపించాయని, దీని ద్వారా న్యూరోప్లాస్టిసిటీ సాధ్యమవుతుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అంటే మెదడు కొత్త అనుభవాలకు అనుగుణంగా తన పనితీరును మార్చుకునే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ఈ అధ్యయనంలో మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే, ధ్యానం వల్ల శరీర రోగనిరోధక వ్యవస్థ కూడా చురుకుగా మారిందని గుర్తించారు. అలాగే సహజసిద్ధమైన నొప్పి నివారణ రసాయనాల ఉత్పత్తి కూడా పెరిగినట్లు వెల్లడించారు. దీని వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంపై సానుకూల ప్రభావం ఉండే అవకాశం ఉందని పరిశోధకులు చెబుతున్నారు. ధ్యానం కేవలం ఒత్తిడి తగ్గించే ప్రక్రియ మాత్రమే కాదని, అది మెదడు వాస్తవాలను గ్రహించే విధానాన్నే మార్చగలదని పరిశోధకులు తెలిపారు. ఈ మార్పులను మెదడు, రక్త పరీక్షల ద్వారా నేరుగా కొలిచామని శాస్త్రవేత్తలుపేర్కొన్నారు.

వేగంగా పెరుగుతున్న మానసిక సమస్యలు..

ఏడు రోజుల ధ్యాన శిబిరంలో మొత్తం 33 గంటల గైడెడ్ మెడిటేషన్ నిర్వహించారు. ఇందులో గ్రూప్ హీలింగ్ యాక్టివిటీస్, మానసిక ఆరోగ్య పద్ధతులు కూడా భాగంగా ఉండటం వల్ల పాల్గొన్న వారిలో మంచి ఫలితాలు కనిపించాయని పరిశోధకులు



వెల్లడించారు. దేశంలో యోగా, ధ్యానంపై ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో ఈ అధ్యయనం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. దీర్ఘకాలిక నొప్పులు, మూడ్ డిజార్డర్లు, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు దేశంలో వేగంగా పెరుగుతున్నాయని నిపుణులు చెబుతు న్నారు. ముఖ్యంగా మహిళల్లో దీర్ఘకాలిక నొప్పుల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని అధ్యయ నాలు సూచిస్తున్నాయి. నిత్య జీవితంలో ధ్యానాన్ని భాగం చేసుకోవడం ద్వారా మానసిక ప్రశాం తతతోపాటు మెదడు పనితీరు కూడా మెరుగుపడే అవకాశం ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. క్రమం తప్పకుండా డీప్ మెడిటేషన్ చేయడం వల్ల శారీ రక, మానసిక ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రయోజనాలు పొందవచ్చని పరిశోధకులు పేర్కొన్నారు.



తరచూ అసిడిటీ లేదా ఈ జీర్ణ సమస్యలు వస్తున్నాయా.. అయితే జాగ్రత్త..

ప్రస్తుతం ఉన్న వేగవంతమైన జీవనశైలిలో అసిడిటీ, గ్యాస్, పొట్టలో మంట వంటి సమస్యలు చాలా సాధారణంగా మారిపోయాయి. అసమయ భోజనం, అధిక కాఫీ, టీలు, మసాలా ఆహారం, రాత్రివేళల్లో ఆలస్యంగా తినడం వంటి అలవాట్ల వల్ల చాలామందిలో ఈ సమస్యలు కనిపిస్తున్నాయి. సాధారణంగా ఇవి తాత్కాలికంగా ఉండి, ఆహారపు అలవాట్లు మార్చుకుంటే తగ్గిపోతాయి. అయితే అసిడిటీ తరచూ రావడం, రోజురోజుకూ తీవ్రంగా మారడం లేదా ఎక్కువకాలం కొనసాగడం వంటి పరిస్థితులనులు మాత్రం నిర్లక్ష్యం చేయకూడదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వైద్య నిపుణుల ప్రకారం, వారానికి రెండు నుంచి మూడు సార్లకంటే ఎక్కువ అసిడిటీ రావడం సాధారణ విషయం కాదని చెబుతున్నారు.

వాంతులు, వికారం..

ముఖ్యంగా రాత్రివేళల్లో నిద్ర భంగం కలిగించే రిఫ్లక్స్, మింగడానికి ఇబ్బంది, తరచూ వాంతులు, కారణం లేకుండా బరువు తగ్గడం, వాంతుల్లో లేదా మలంలో రక్తం కనిపించడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. ఇవి సాధారణ గ్యాస్ సమస్యకంటే తీవ్రమైన జీర్ణాశయ వ్యాధులకు సంకేతాలు కావచ్చని పేర్కొంటున్నారు. తరచూ అసిడిటీ రావడానికి పలు కారణాలు ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా గ్యాస్ట్రోఈసోఫేజియల్ రిఫ్లక్స్ డిసీజ్ (+జు=ణ), కడుపులో అల్సర్లు, ఫంక్షనల్ డిస్పెప్సియా వంటి సమస్యలు దీనికి కారణమవుతాయి. కొన్నిసార్లు ప్రారంభ దశలో ఉన్న జీర్ణాశయ క్యాన్సర్లలో కూడా ఇలాంటి లక్షణాలు కనిపించే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అందుకే లక్షణాలను తేలికగా తీసుకోకుండా సరైన పరీక్షలు చేయించుకోవడం అవసరమని చెబుతున్నారు.

సమస్యలు వచ్చే అవకాశం..

అసిడిటీని ఎక్కువకాలం నిర్లక్ష్యం చేస్తే పలు సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ఆహార నాళంలో మంట, గాయాలు ఏర్పడటం, మింగడానికి ఇబ్బంది కలగడం వంటి సమస్యలు వస్తాయి. అలాగే బారెట్ ఈసోఫేగస్ అనే పరిస్థితి కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇది భవిష్యత్తులో క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే అవకాశముందని హెచ్చరిస్తున్నారు.

ఇవి కూడా కారణాలే..

అయితే ప్రతి అసిడిటీ సమస్య వెనుక శారీరక వ్యాధులే ఉండాల్సిన అవసరం లేదని వైద్యులు చెబుతున్నారు. ఒత్తిడి, ఆందోళన, మానసిక సమస్యలు కూడా జీర్ణక్రియపై ప్రభావం చూపుతాయి. దీని వల్ల పొట్ట ఉబ్బరం, భోజనం చేసిన వెంటనే నిండిన భావన, పై పొట్టలో అసౌకర్యం వంటి లక్షణాలు కనిపిస్తాయి. పరీక్షల్లో పెద్ద సమస్య కనిపించకపోయినా, ఇలాంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదని నిపుణులు సూచిస్తున్నారు. 40 ఏళ్లు దాటిన తర్వాత కొత్తగా అసిడిటీ సమస్య ప్రారంభమైతే మరింత జాగ్రత్త అవసరమని వైద్యులు చెబుతున్నారు. చాలా కాలంగా రిఫ్లక్స్‌తో బాధపడుతున్నవారు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు.

హన్సిక పేరుతో ప్రైవేట్ వీడియో కలకలం..

డీప్‌ఫేక్ ప్రచారంపై అసలు నిజం ఇదే



ఏఐ సాంకేతికత అందుబాటులోకి వచ్చిన తర్వాత నిజమైన వీడియో ఏది? మార్ఫింగ్ చేసిన వీడియో ఏది? అనేది గుర్తించడం కష్టంగా మారుతోంది. ముఖ్యంగా సినీ తారలు ఈ డీప్‌ఫేక్ వీడియోల బారిన పడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరు వ్యక్తులు ఇతరుల వీడియోలకు హీరోయిన్ల ముఖాలను జతచేసి, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తూ లైకుల కోసం ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే పలువురు నటీమణులు ఇలాంటి ఘటనలపై ఆందోళన వ్యక్తం చేయగా.. తాజాగా ఈ జాబితాలో నటి హన్సిక మోత్వాని పేరు కూడా వినిపిస్తోంది.గత రెండు రోజులుగా హన్సికకు సంబంధించిన ఓ ప్రైవేట్ వీడియో బయటకు వచ్చిందంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా రెడ్డిట్, ఎక్స్ వేదికలపై ఈ అంశంపై పలువురు పోస్టులు పెట్టడంతో చర్చ మొదలైంది. కొందరు మీమ్స్, ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసే చిత్రాలను జతచేస్తూ పోస్టులు చేయడంతో ఈ విషయం మరింత వైరల్‌గా మారింది. అయితే హన్సికకు సంబంధించిన వీడియో నిజంగా లీక్ అయిందనే విషయానికి ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలు లేవు. ఈ ప్రచారాన్ని కొందరు నెటిజన్లు ఖండిస్తూ, వైరల్ అవుతున్నది డీప్‌ఫేక్ లేదా మార్ఫింగ్ చేసిన కంటెంట్ అయి ఉండొచ్చని అభిప్రాయపడుతున్నారు. సరైన ఆధారాలు లేకుండా ఇలాంటి ప్రచారాలను నమ్మవద్దని మరికొందరు సూచిస్తున్నారు. గతంలోనూ పలువురు నటీమణుల పేర్లతో ఇలాంటి తప్పుడు ప్రచారాలు జరిగిన నేపథ్యంలో ఈసారి కూడా వాస్తవాలు తెలుసుకోకుండా వీడియోలను షేర్ చేయవద్దనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.మరోవైపు హన్సిక వ్యక్తిగత జీవితం కూడా గత కొంతకాలంగా వార్తల్లో నిలుస్తోంది. 2022లో వ్యాపారవేత్త సోహైల్ కతురియాను ఆమె వివాహం చేసుకున్నారు. వీరిద్దరి వివాహ వేడుక ఎంతో ఘనంగా జరిగింది. అంతేకాకుండా ఈ పెళ్లి వేడుకకు సంబంధించిన దృశ్యాలు ఓటీటీలో డాక్యుమెంటరీ రూపంలో ప్రసారమయ్యాయి. అయితే వ్యక్తిగత విభేదాల కారణంగా 2026లో ఈ జంట విడిపోయినట్లు ప్రచారం జరిగింది. ప్రస్తుతం హన్సిక సినిమాల విషయంలోనూ పెద్దగా సందడి చేయడం లేదు. ఇలాంటి సమయంలో ఆమె పేరుతో ప్రైవేట్ వీడియో లీక్ అయిందంటూ జరుగుతున్న ప్రచారం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ వైరల్ వార్తలపై హన్సిక ఇప్పటివరకు స్పందించలేదు.

సినిమా న్యూస్

చూపులతోనే కుర్రాళ్లకు చెమటలు పట్టిస్తున్న కృతి శెట్టి!



నోరా ఫతేహికి ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు సమన్లు

నోరా ఫతేహికి ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ కేసులో 2026 నవంబర్ 2న ప్రాసిక్యూషన్ సాక్షిగా హాజరై కోర్టు ఎదుట వాంగ్మూలం ఇవ్వాలని సమన్లలో పేర్కొంది. ఈ కేసులో దాఖలు చేసిన థర్డ్ సప్లిమెంటర్ చార్జ్‌షీట్‌లో నోరా ఫతేహి పేరు సాక్షిగా చేర్చారు. దీని ఆధారంగా కోర్టు విచారణకు హాజరుకావాలని రౌస్ అవెన్యూ కోర్టు సమన్లు జారీచేసింది.

చీ·శీతీు ఖీఓవష్ట్రఱఅ। రూ.200 కోట్ల మనీలాండరింగ్, దోపిడీ కేసులో నిందితుడైన సుకేశ్ చంద్రశేఖర్ వ్యవహారంలో ప్రముఖ బాలీవుడ్ నటి నోరాఫతేహికీ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు

ఈ మనీలాండరింగ్ కేసులో మరో బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్ నిందితురాలిగా ఉండగా, నోరా ఫతేహి విచారణలో సాక్షిగా, అనుమానితురాలిగా ఉన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఇప్పటికే ఈ ఇద్దరు నటీమణులను పలుమార్లు విచారించింది. అయితే నోరా ఫతేహి తనపై వస్తున్న ఆరోపణలను గతంలోనే ఖండించింది.



‘కల్ట్’ సినిమా రివ్యూ..



నటీనటులు మరియు సాంకేతిక నిపుణులు:
నటీనటులు: విశ్వక్ సేన్, గాయత్రీ భరద్వాజ్, తారక్ పొన్నప్ప, మురళి శర్మ, శ్రీకాంత్ అయ్యంగార్ తదితరులు
దర్శకత్వం: విశ్వక్ సేన్
జానర్: యాక్షన్ థ్రిల్లర్ / స్లాషర్ ఫిల్మ్
కథ
గోవాలోని ఓ మారుమూల ప్రాంతంలో జరిగే భారీ పార్టీకి దాదాపు 300 మందికి పైగా యువతీ యువకులు వెళ్తారు. మొదట్లో అంతా సరదాగా సాగుతున్నట్లు అనిపించినా.. ఆ తర్వాత పరిస్థితులు ఒక్కసారిగా మారిపోతాయి. మాస్కులు ధరించిన కొందరు దుండగులు అక్కడున్న వారిని బందీలుగా చేసుకుని, ప్రాణాంతకమైన ఒక ప్రమాదకరమైన ఆటను ఆడేలా శాసిస్తారు. ఆ ఆటలో ఓడిపోయిన వారికి మరణమే శరణ్యమనే భయంకరమైన వాతావరణం నెలకొంటుంది. ఈ ప్రమాదకర వ్యవహారాన్ని ఛేదించడానికి డీఎస్పీ సంకల్ప్ నాయక్ (విశ్వక్ సేన్) రంగంలోకి దిగుతాడు. మరోవైపు చుట్టూ విద్యుత్ కంచె, బయటకు వెళ్లే దారుల్లో పేలుడు పదార్థాల ఉచ్చు మధ్య చిక్కుకున్న ఆ యువత ప్రాణాలతో ఎలా బయటపడింది? ఈ ప్రాణాంతక ఆట వెనుక ఉన్న అసలు సూత్రధారి ఎవరు? డీఎస్పీ సంకల్ప్ నాయక్ ఈ కేసును ఎలా ముగించాడు? అన్నదే ‘కల్ట్’ అసలు కథ.
విశ్లేషణ:
మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరోగా నటిస్తూ స్వయంగా దర్శకత్వం వహించిన చిత్రం కావడంతో ‘కల్ట్’పై టాలీవుడ్‌లో మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా మన దేశంలో తొలిసారిగా వస్తున్న ‘స్లాషర్ ఫిల్మ్’ జానర్ కావడంతో మేకింగ్ పరంగా విశ్వక్ సేన్ ఒక విభిన్నమైన ప్రయత్నం చేశారనే చెప్పాలి. సినిమా మొదటి భాగం ఎనర్జిటిక్ ఎంట్రీ, కొన్ని పవర్‌ఫుల్ యాక్షన్ బ్లాక్స్ మరియు ఆసక్తికరమైన ఇంటర్వెల్ బ్యాంగ్‌తో బాగానే సాగుతుంది. అయితే, దర్శకుడిగా విశ్వక్ సేన్ కేవలం యాక్షన్ మరియు వైలెన్స్ పై పెట్టిన శ్రద్ధను బలమైన భావోద్వేగాలపై, గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లేపై పెట్టి ఉంటే ఫలితం మరోలా ఉండేది. ద్వితీయార్ధంలో వచ్చే కొన్ని సన్నివేశాలు రొటీన్‌గా అనిపించడం సినిమాకు కాస్త మైనస్‌గా మారింది. కథలో మంచి పాయింట్ ఉన్నప్పటికీ, దానిని పూర్తి స్థాయిలో ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా తెరకెక్కించడంలో అక్కడక్కడా తడబాటు కనిపిస్తుంది. కేవలం యాక్షన్ జానర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులకు ఈ చిత్రం నచ్చుతుంది.
ప్లస్ పాయింట్లు:
విశ్వక్ సేన్ ఎనర్జిటిక్ యాక్షన్ మరియు స్క్రీన్ ప్రెజెన్స్
కొన్ని వైలెంట్ స్టంట్స్ మరియు ఇంటర్వెల్ బ్యాంగ్

అక్కడక్కడా నెమ్మదించిన కథనం, సాగదీత సన్నివేశాలు
చివరిగా.. భారతీయ తెరపై ఒక కొత్త స్లాషర్ థ్రిల్లర్ జానర్‌ను పరిచయం చేయాలన్న విశ్వక్ సేన్ ప్రయత్నం మరియు ఆయన ధైర్యాన్ని మెచ్చుకోవాలి. మంచి పాయింట్‌ను ఎంచుకున్నప్పటికీ, దానిని తెరపై ఆకట్టుకునేలా మలచడంలో చిన్న తడబాటు చోటుచేసుకుంది. యాక్షన్ సినిమాలను ఇష్టపడే వారికి ఈ ‘కల్ట్’ ఒక డీసెంట్ వాచ్‌గా నిలుస్తుంది.

థ్రిల్లింగ్ అడ్వెంచర్‌తో వస్తోన్న ‘జుమాంజి: ఓపెన్ వరల్డ్’.. తెలుగు ట్రైలర్ విడుదల!



జీబఎఒఅయఅ: రాజూవఅ ఔశీతీశ్రీఎ। ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన క్రేజ్ ఉన్న అడ్వెంచర్ ఫ్రాంచైజీ ‘జుమాంజి’ నుంచి మరో రోమాంచితమైన చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సిరీస్ నుంచి ‘జుమాంజి: ఓపెన్ వరల్డ్’చిత్రానికి సంబంధించిన నూతన తెలుగు ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. విజువల్ వండర్‌గా, పూర్తిగా యాక్షన్ మరియు అడ్వెంచర్ ఎలిమెంట్స్‌తో సాగే ఈ ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఆటలోకి వెళ్లిన తర్వాత జరిగే ఊహకందని పరిణామాలు, ప్రమాదకరమైన సాహసాలు ఈ సినిమాపై అంచనాలను విపరీతంగా పెంచేస్తున్నాయి. ఈసారి మరింత భారీ హంగులతో తెరకెక్కిన ఈ చిత్రాన్ని ఈ క్రిస్మస్ కానుకగా కేవలం థియేటర్లలో మాత్రమే (జుఇఎశ్రీబంఅజవశ్రీఎ అఅ జఅఅవఎఱం) గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. బిగ్ స్క్రీన్‌పై ఈ సరికొత్త అడ్వెంచర్‌ను అనుభవించడానికి ప్రేక్షకులు, ముఖ్యంగా పిల్లలు మరియు యూత్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.